


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శుక్రవారం జనవరి 26 ,2024**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం – హేమంత ఋతువుపుష్య మాసం – బహళ పక్షంతిథి:పాడ్యమి రా12 08 వరకువార:శుక్రవారం (భృగువాసరే) నక్షత్రం:పుష్యమి ఉ9.56 వరకు యోగం:ప్రీతి ఉ7.35 వరకుకరణం:బాలువ ఉ11.22 వరకు తదుపరి కౌలువ రా12.08 వరకువర్జ్యం:రా11.54 – 1.39దుర్ముహూర్తము:ఉ8.52 – 9.36 మరల మ12.35 – 1.20అమృతకాలం:ఉ7.16 వరకు మరల తె3.03 – 4.46రాహుకాలం:ఉ10.30 12.00యమగండ/కేతుకాలం:మ3.00 – 4.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 125 వైఎస్ఆర్/కడప శుక్రవారం 26 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 125 YSR/KADAPA Friday 26 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# బంగారంలాంటి బిడ్డ



ఢిల్లీ : జనవరి 25 (తరణం బ్యూరో)గుజరాత్‌లోని వడోదరకు చెందిన హెత్వి ఖిమ్సూరియా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పీఎం నేషనల్ చైల్డ్ అవార్డ్ (ప్రధాన్‌మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్–పీఎంఆర్‌బీపి) అందుకుంది.వివిధ రంగాలలో పిల్లలు సాధించిన అద్భుత విజయాలకు గుర్తింపుగా ఇచ్చే పురస్కారం ఇది. పదమూడు సంవత్సరాల హెత్వి సెరిబ్రల్ పాల్సీని అధిగమించి పెయింటింగ్, పజిల్ సాల్వింగ్‌లో అస్యాధారణ ప్రతిభ చూపుతోంది. తనకు వచ్చే పెన్షన్‌ను దివ్యాంగుల సంక్షేమ నిధికి ఇస్తోంది. తన ఆర్ట్‌పై యూట్యూబ్ చానల్ నడుపుతోంది...వడోదరలోని 8–గ్రేడ్ స్టూడెంట్ హెత్వి ఖిమ్సూరియాకు పురస్కారాలు కొత్త కాదు. ప్రశంసలు కొత్తకాదు. గత సంవత్సరం ఫ్రీహ్యాండ్ పెయింటింగ్, క్రాఫ్ట్, పజిల్ సాల్వింగ్‌లో చూపుతున్న ప్రతిభకు ‘గుజరాత్ బుక్ ఆఫ్ రికార్డ్స్’లో చోటు సంపాదించింది. ‘వరల్డ్స్ ఫస్ట్ సీపీ గర్ల్ విత్ ఎక్స్‌ట్రార్డినరీ స్కిల్స్’ టైటిల్ సాధించింది. వంద ఎడ్యుకేషనల్ పజిల్స్ సాల్వ్ చేసిన ఫస్ట్ సీపీ గర్ల్‌గా ఆమెను ‘ది లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్’ గుర్తించింది.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు సాధించిన హెత్వి గీసిన చిత్రాలు యాభై ఆర్ట్ గ్యాలరీలలో ప్రదర్శితమయ్యాయి. చిత్రకళలపై పిల్లల్లో ఆసక్తి కలిగించడానికి ‘స్పెషల్ చైల్డ్ ఎడ్యుకేషన్ యాక్టివిటీ–హెత్వి ఖిమ్సూరియా’ అనే యూట్యూబ్ చానల్ ప్రారంభించింది.హెత్వి విజయాల వెనుక ఆమె తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంది.కూతురు ప్రస్తావన వచ్చినప్పుడు ‘అయ్యో! మీ అమ్మాయి’ అంటూ ఎంతోమంది సానుభూతి చూపే సమయాల్లో ‘బాధ పడాల్సిన అవసరం ఏముంది. మా అమ్మాయి బంగారం. భవిష్యత్‌లో ఎంత పేరు తెచ్చుకుంటుందో చూడండి’ అనేవారు. ఆ మాట అక్షరాలా నిజమైంది.చిన్నప్పటి నుంచి బిడ్డను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు.హెత్విని చూసుకోవడానికి ఆమె తల్లి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసింది.రంగులు, పజిల్స్‌తో బేసిక్స్ ప్రారంభించారు. రంగులు, పజిల్స్ అంటే హెత్విలో ఇష్టం ఏర్పడేలా చేశారు. బొమ్మలు వేస్తున్నప్పుడు, పజిల్స్ పరిష్కరిస్తున్నప్పుడు ఆ అమ్మాయి కళ్లలో శక్తి కనిపిస్తుంది. ఆ శక్తితో ఏదైనా సాధించవచ్చు అనే నమ్మకాన్ని తల్లిదండ్రులలో నింపింది.హెత్వి మోములో ఎప్పుడూ చెరగని చిరునవ్వు కనిపిస్తుంది. ఆ చిరునవ్వే ఈ చిన్నారి బలం.హెత్వి ఖిమ్సూరియా మర్ని విజయాలు సాధించాలని ఆశిద్దాం.

# ఆస్ట్రేలియాలో నీటమునిగి నలుగురు భారతీయులు మృతి



మెల్‌బోర్న్: జనవరి 25 (తరణం బ్యూరో)ఆస్ట్రేలియా లో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు. విక్టోరియా రాష్ట్రంలోని ఫిలిప్ ఐలాండ్ కు చెందిన బీచ్ వద్ద వారంతా నీట మునిగి మరణించారు.20 ఏళ్లలో ఆ ప్రాంతంలో ఈ తరహా విషాదం చోటు చేసుకోవడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.బుధవారం మధ్యాహ్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఫిలిప్ ఐలాండ్ బీచ్ సమీపంలో వారిని గుర్తించిన సిబ్బంది కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అక్కడే ముగ్గురు మరణించగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలున్నారు. దీనిపై కాన్‌బెర్రాలోని భారత హైకమిషన్ స్పందించింది. ‘ఆస్ట్రేలియా లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నీటమునిగి నలుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియజేస్తున్నాం. ఇతర సహాయచర్యల నిమిత్తం మెల్‌బోర్న్ అధికారులు మృతుల సన్నిహితులతో టచ్‌లో ఉన్నారు’ అని వెల్లడించింది.

# మోదీ ఎఫెక్ట్.. మాల్దీవుల మయిజ్జుకు కొత్త టెన్షన్



మాలే: జనవరి 25 (తరణం బ్యూరో)మాల్దీవుల రాజకీయాలు రసవత్తరంగా మారాయి. మాల్దీవుల్లోని మహ్మద్ మయిజ్జు ప్రభుత్వానికి తాజాగా మరో షాక్ తగిలింది. భారత వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్న మాల్దీవుల ప్రభుత్వంపై స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.మాల్దీవుల్లో ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీపై విరుచుకుపడుతున్నాయి.వివరాల ప్రకారం.. భారత వ్యతిరేక వైఖరి దేశ అభివృద్ధికి హానికరంగా పరిణమించవచ్చునని రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నాయి. మాల్దీవియన్ డెమోక్రాటిక్ పార్టీ (ఎండీపీ), డెమోక్రాట్స్ పార్టీల నేతలు మయిజ్జు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి భాగస్వామిని దూరం చేసుకోవడటం ఏమాత్రం సబబుకాదని, మరీ ముఖ్యంగా సుదీర్ఘకాలంగా మైత్రిని కొనసాగిస్తున్న దేశాన్ని దూరం చేసుకుంటే దీర్ఘకాలిక అభివృద్ధికి హానికరమని ఎండీపీ, డెమోక్రాట్ పార్టీల నేతలు విమర్శించారు.అయితే, రెండు రోజుల క్రితం చైనాకు చెందిన గూఢాచార నౌక మాల్దీవుల నౌకాశ్రయంలో తిష్ట వేయడం ఆసక్తికరంగా మారింది. భారత్‌తో దౌత్య బంధాలు దెబ్బతినడంతో మాల్దీవుల ప్రభుత్వం చైనా సానుకూల వైఖరిని ప్రదర్శిస్తోంది. దీంతో హిందూ మహాసముద్ర ప్రాంతంలో రాజకీయ, సైనిక మార్పులు వచ్చాయని అక్కడి ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ఇదే సమయంలో భారత్‌ను దీర్ఘకాల మిత్రదేశంగా ప్రతిపక్షాలు అభివర్ణించాయి. విదేశాంగ విధానంలో భాగంగా ప్రభుత్వం అన్ని అభివృద్ధి భాగస్వాములతో కలిసి పనిచేయాల్సి ఉంటుందని విపక్ష నేతలు పేర్కొన్నారు.మాల్దీవుల స్థిరత్వం, భద్రతకు హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్థిరత్వం, శాంతి, భద్రత చాలా ముఖ్యమైనదని ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీలు సూచించాయి. ఈ మేరకు ఎండీపీ చైర్మన్ ఫయాజ్ ఇస్మాయిల్, పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ అహ్మద్ సలీమ్, డెమొక్రాట్స్ పార్టీ చీఫ్ హసన్ లతీఫ్, పార్లమెంటరీ గ్రూప్ లీడర్ అలీ అజీమ్‌లు ఉమ్మడి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇదిలా ఉండగా.. భారత ప్రధాని మోదీ లక్షదీప్ పర్యటన అనంతరం.. జనవరి 8న చైనాలో నాలుగు రోజుల అధికారిక పర్యటనకు ముయిజ్జు వెళ్లారు. అదే సందర్భంలో ఆయన ప్రభుత్వంలోని ముగ్గురు ఉప మంత్రులు సోషల్ మీడియాలో ప్రత్యేకంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురించీ, మొత్తంగా భారతీయుల గురించీ అవమానకరమైన వ్యాఖ్యలను పోస్ట్ చేయడంతో వివాదం చెలరేగింది. చైనాలో మయిజ్జు కూడా భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు చేశాడు. అయితే, కొన్ని సంవత్సరాలుగా, మాల్దీవులను సందర్శించేవారిలో భారతీయుల వాటా అత్యధికం. తాజా పరిణామంతో మాల్దీవులను సందర్శించాలనుకున్న భారతీయులు తమ హోటల్, విమాన బుకింగ్‌లను రద్దు చేసుకున్నారు. మరోవైపు.. దౌత్య సంబంధాలు దెబ్బతినడంతో భారత్ తన దళాలను ఉపసంహరించుకోవాలని మాల్దీవుల ప్రభుత్వం చెప్పింది. ఇందుకు మార్చి 5 గడువు తేదీగా విధించింది.

# ఓటు వేయకుంటే ఆత్మహత్య చేసుకుంటా.

## . తమిళిసై సీరియస్



హైదరాబాద్: జనవరి 25 (తరణం బ్యూరో)తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కౌశిక్ రెడ్డి ప్రచారంలో ఓట్లు అడిగిన విధానంపై తాజాగా తమిళిసై స్పందించారు.ఈ క్రమంలోనే కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈరోజు హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఈవో వికాస్‌రాజ్, రాష్ట్ర ఎన్నికల అధికారి పార్థసారథి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ..’ఓటు వేయడం మన హక్కు. స్టేట్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు మధ్య వారధిగా ఉండటం నా బాధ్యత. జనరల్ ఎన్నికలను విజయవంతంగా జరిపినందుకు శుభాకాంక్షలు. మొదటిసారి ఇంటి నుంచే ఓటు వేయడం అనేది మంచి పరిణామం. ఓటింగ్ రోజు సెలవు అనేది సరదా కోసం కాదని యువత గుర్తుంచుకోవాలి. ఓటు హక్కు వినియోగం అనేది యుద్ధంలో పాల్గొన్నట్టు అనుకోవాలి. ఓటు వేసిన మార్క్ చూసి గర్వంగా ఫీలవ్వాలి. నేను నోటాకు వ్యతిరేకం. ఎన్నికల బరిలో ఉన్న ఎవరో ఒకరిని యువత ఎన్నుకోవాలన్నారు. పాడి కౌశిక్ రెడ్డిపై ఫైర్..ఇదే సమయంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఓ అభ్యర్థి ఓట్లు అడిగిన అంశాన్ని తమిళిసై ప్రస్తావించారు. ఎన్నికల్లో తనకు ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా అని ఓ అభ్యర్థి అన్నారు. ఎన్నికల కమిషన్ అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి. కాగా, సదరు అభ్యర్థి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిగా తెలుస్తోంది. ఓటర్లను ఎవరూ బెదిరించకూడదు, ఇబ్బంది పెట్టకూడదు. ఓటు శాతం పెరగడానికి ప్రకటనలు ఒక్కటే ఉపయోగపడవు అనేది ఈసీ ఆలోచన. ఓటు అనేది మోస్ట్ పవర్ ఫుల్ ఆయుధం. ప్రజాస్వామ్యం బ్రతకాలంటే ఓటు వేయాలి. మంచి అభ్యర్థిని ఓటర్ ఎన్నుకుంటే మంచి పాలన అందుతుంది. ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలి’ అని కామెంట్స్ చేశారు.అనంతరం, 18 ఏళ్లు పూర్తి చేసుకొని కొత్తగా ఓటును పొందిన మనీషా అనే యువతికి గవర్నర్ తమిళిసై ఓటర్ ఐడీని అందించారు. అలాగే, జనరల్ ఎన్నికల్లో మెరుగైన పనితీరు కనబరిచిన పలువురు ఐఏఎస్ , ఐపీఎస్, వలంటీర్లకు గవర్నర్ సర్టిఫికేట్ అందించారు.

# జగన్ జిల్లాల పర్యటనకు ముహూర్తం ఖరారు..

## 26 జిల్లాల్లో ఐదు బహిరంగ సభలు



అమరవతి : జనవరి 25 (తరణం బ్యూరో) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 27 నుంచి జిల్లాల్లో పర్యటించనున్నారు. బహిరంగ సభల్లో పాల్గొనడంతో పాటూ కేడర్‌తో సమావేశాలు నిర్వహిస్తారు.కొన్ని జిల్లాలకు కలిపి ఒకే చోట బహిరంగ సభ ఏర్పాటు చేయడం, అనంతరం జిల్లాల వారీగా కార్యకర్తలతో సమావేశమయ్యేలా జగన్ పర్యటన షెడ్యూల్ ఖరారు చేశారు. గత ఎన్నికల్లో 151 సీట్లు సాధించిన వైసీపీ ఈ సారి 175 స్థానాల్లో విజయం సాధించాలని లక్ష్యంతో వై నాట్ 175 అనే నినాదంతో ఎన్నికల్లోకి వెళుతొంది. ఈ నేపథ్యంలోనే వైసీపీ అధినేత జగన్ నియోజక వర్గాల వారిగా ఇన్ చార్జీలను మార్చి.. ఇప్పటికే నాలుగు విడతల్లో 50 మంది అసెంబ్లీ స్థానాలకు, 10 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను నియమించారు. వీరిలో కొంత మందికి సీటు నిరాకరించగా, మరికొంత మందిని స్థానాల్లో మార్పులు చేశారు. మిగిలిన స్థానాల్లో కూడా ఇన్ చార్జిల మార్పులు చేర్పులు ఈ నెల 27 వరకు పూర్తి చేసి, అనంతరం జిల్లాల పర్యటనకు వెళ్లాలని నిర్ణయించారు.ఈ నెల 27న ఉత్తరాంధ్రలోని భీమిలీలో జరిగే తొలి బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొంటారు. మొత్తం 26 జిల్లాలకు కలిపి అయిదు చోట్ల బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 10లోగా అన్ని సభలను పూర్తి చేసేలా షెడ్యూల్ ఖరారైనట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పర్యటనలో భాగంగా సీఎం జగన్ పార్టీ కేడర్ తో సమావేశాలు ఏర్పాటు చేసి, వారికి ఎన్నికల్లో గెలుపు కోసం ఎలా పని చేయాలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశాల వల్ల మార్చిన అభ్యర్థులను క్యాడర్ కు దగ్గర చేయవచ్చని జగన్ భావిస్తున్నట్లు తెలిసింది

# టిడిపి నేత మేడా విజయ శేఖర్ రెడ్డిని వార్షికోత్సవానికి ఆహ్వానించిన ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



రాజంపేట.జనవరి.25 (తరణం ప్రతినిధి) ఈ నెల జనవరి 27 తేదీన రాజంపేట మన్నూరు న్యూ ఆంధ్ర కల్యాణ మండపం లో నిర్వహించే శ్రీ అన్నమయ్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాజంపేట కమిటీ సభ్యులు 5వ ఎలక్ట్రీషియన్ డే వార్షికోత్సవం సందర్భంగా రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి నీ ఆయన కార్యాలయంలో గురువారం ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు కలిసి శాలవతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎమ్ తరుణ్ కుమార్, ప్రెసిడెంటు, కేవీకేఎస్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ అనాల మహంకాల్లయ్య, జనరల్ సెక్రటరీ సంజీవ నాయుడు, జాయింట్ సెక్రటరీ నుసుమ్ చంద్రశేఖర్ రెడ్డి, సలహాదారులు గొల్లపూడి కృష్ణయ్య నాయుడు, కమిటీ సభ్యులు ఎర్రి శ్రీనివాసులు, శ్రీనివాసరాజు ,కదుమూరి వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

# వసంతయ్య కు ఘన నివాళులు అర్పించిన జనసేన పార్టీ నాయకులు

### యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట.జనవరి.25 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట ఎస్.ఎర్రపల్లె గ్రామానికి చెందిన ఎస్.ఆర్.ఐ పిండిబోయిన వసంతయ్య గురువారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయం తెలియడంతో రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమా వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ నాయకులు శింగంశెట్టి నరేంద్ర ,మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, బలిజ పల్లె గంగమ్మ జాతర చైర్మన్ ఎరుకొండు నరసింహులు,కాపు నాయకులు ఆకుల చలపతి, యువ నాయకులు రాజేష్ వర్మ, సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశీస్సులు అందించండి కృతజ్ఞతతో మెలుగుతాను

### న్యాయవాది పి.హెచ్ నాయుడు ను కోరిన గద్దె .



సిద్దవటం జనవరి 25(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టి ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించే వారి లో తాను ఒకరినని ,తనకు తమరు ఆశీస్సులు అందించాలని , న్యాయవాది గద్దె చంద్రశేఖర్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాజంపేట లోని సీనియర్ న్యాయవాది సి.హనుమంతు నాయుడు వారి స్వగృహంలో న్యాయ వాది గద్దె చంద్రశేఖర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు .తాను టీడీపీ లో గత 30 సంవత్సరాల నుంచి సామాన్య కార్యకర్తగా కొనసాగుతున్న ట్లు పేర్కొన్నారు. వివిధ రంగాల్లో నైపుణ్యం ఉందని, తనకు రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టి ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించడంలో తమరు ఆశీస్సులు అందించాలని న్యాయ వాది శ్రీ సి.హనుమంతనాయుడు ను కోరారు. తాను ఇదివరకే గతంలో రెండు పర్యాయాలు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టి టిక్కెట్ కోసం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, అలాగే జాతీయ ప్రదాన కార్య దర్శి లోకేష్ బాబు ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు గద్దె చంద్రశేఖర్ రావు సి. హెచ్. నాయుడు కు వివరించారు. గతంలో తాను వివిధ దిన పత్రిక ల్లో జర్నలిస్ట్ గా పని చేసిన అపారమైన అనుభవం ఉందని తెలిపారు. అలాగే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో జిల్లా రీసోర్సు పర్సన్ గా పని చేసి నట్లు , జిల్లా మాస్టర్ ట్రైనర్ గా , జిల్లా కేంద్రం లో ని శ్రీ బసి రెడ్డి న్యాయ కళాశాలలో అసోసియేషియేట్ ప్రొఫెసర్ గా పని చేసిన అనుభవం ఉందన్నారు. ప్ర స్తుతం న్యాయ వాది గా ప్రాక్టీసు చేసుకుంటు నట్లు తెలిపారు. . తమరు టిక్కెట్ విషయంలో తన పేరును బలపరిచే విధంగా రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్ ఛార్జ్ శ్రీ విశ్వ నాథ్ నాయుడు ను ఒప్పించాలని గద్దె చంద్ర శేఖర్ రావు సి. హనుమంతు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. తాను ఇన్ ఛార్జ్ దృష్టికి తీసుకెళ్లి తమ పేరు ను పరిశీలించమని కోరతాన ని న్యాయవాది గద్దె చంద్రశేఖర్ రావు కు భరోసా ఇచ్చారు .

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు ను నమోదు చేసుకోండి

### పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట.జనవరి.25 (తరణం ప్రతినిధి)18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా పార్లమెంటు ఇంచార్జి పోతుగుట రమేష్ నాయుడు పిలుపునిచ్చారు.ఓటు, మీ భద్రత, మీ బాధ్యత, మీ హక్కు అని జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం రాజంపేటలోని వైష్ణవి డిగ్రీ కళాశాలలో మొదటగా ఓటు నమోదు చేసుకున్న నూతన ఓటర్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృశ్య వీక్షణం ద్వారా లైవ్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వర నాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదుతో, మీ హక్కును సక్రమంగా వినియోగించుకుని, నిస్వార్ధ సైనికుడిగా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగ్యస్వాములు కావాలని వారు నూతన ఓటరుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఓటు విలువను గుర్తిద్దాంసంక్షేమ సారధికి మద్దతు ఇద్దాం అన్నారు.18 ఏళ్ల నుండి ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.వజ్రాయుధం చేతిలో ఉందని ఇంద్రుడు దేవతల రాజు కాలేదనీ, దానిని ఎప్పుడు ఎలా దేని కోసం వాడాలో తెలుసుకున్నాడు కాబట్టి రాజుగా కీర్తించబడ్డాడన్నారు.ఈ దేశపు యువత వజ్రాయుధం లాంటి ఓటుహక్కు నీ చేతిలో ఉందనీ, సరిగ్గా ఉపయోగించి రాజు అవుతావో చిన్న చిన్న సరాదలకోసం, మత్తు కోసం నీ ఓటును తాకట్టు పెట్టి బానిస అవుతావా నిర్ణయం నీదేనని, ఒకటి మాత్రం నిజం నువ్వు తాకట్టు పెట్టిన నీ ఒక్కడి ఓటు నిన్ను మాత్రమే కాదు నీ చుట్టూ ఉన్న సమాజాన్ని,నీ కుటుంబాన్ని నీ బిడ్డల భవిష్యత్తును కూడా బానిసలుగా చేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటును వినియోగించుకోవాలనీ, మీ చుట్టుపక్కల ఉన్న వారందరినీ కూడా ఓటు వినియోగించుకునే విధంగా యువతగా మన బాధ్యత వారందరినీ కూడా జాగృతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం భారతీయ జనతా యువమోర్చా నాయకులు పి. సూర్యచంద్ర, ఆంజనేయులు యువతీ యువకులు పాల్గొన్నారు.

# అండర్ 14 కబడ్డీ పోటీలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### డి ఈ ఓ పురుషోత్తం



రాజంపేట జనవరి.25 (తరణం.ప్రతినిధి)రాజంపేటలో ఈనెల 28వ తేదీన నుంచి జరిగే అండర్ 14 కబడ్డీ పోటీలను సమర్ధవంతంగా నిర్వహించాలని డీఈవో పురుషోత్తం అన్నారు. గురువారం రాజంపేట పట్టణంలోని ఇన్ ఫాంట్ జీసస్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు.సమావేశంలో డిఈఓ పురుషోత్తం,ఆర్.ఐ.పి.ఈ భానుమూర్తి రాజు, డిప్యూటీ డిఇఓ వరలక్ష్మీ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ పురుషోత్తం మాట్లాడుతూ జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు మన అన్నమయ్య జిల్లా రాజంపేటలో నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఇంతకు పూర్వం జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించిన అనుభవంతో ఈ పోటీలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కబడ్డీ పోటీలలో దేశవ్యాప్తంగా 27 యూనిట్స్ పాల్గొంటున్నాయని, 324 మంది క్రీడాకారులు పాల్గొన బోతున్నారని తెలియజేశారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అకామినేషన్ గా జడ్పీ గర్ల్స్ హై స్కూల్ , ఇంటిగ్రేటెడ్ బీసీ హాస్టల్, ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ నందు అకామిడేషన్ ఏర్పాటు చేశామని, క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నార్త్ మరియు సౌత్ ఇండియా ఆహారాన్ని అందజేస్తున్నామని అన్నారు.హెల్త్ క్యాంపు, సానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేశామని, ఎంఈఓలు,ప్రధానోపాధ్యాయులతో 28 కమిటీలు ఏర్పాటు చేశామని, వారి వారి కమిటీల బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. టీములతో పాటు వచ్చే అధికారులకు 40 లాడ్జిలలో రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రి బొత్స సత్యనారాయణ,సెక్రెటరీ సురేష్ కుమార్ హాజరవుతారని తెలియజేశారు.27వ తేదీ సాయంత్రం రాజంపేట నగరంలో హాజరైనటువంటి వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో ర్యాలీని నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం ఆర్ఐపి భానుమూర్తి రాజు, వసంత ,వరలక్ష్మి లు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనేందుకు వేరే రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. వారికి ఎటువంటి లోటు పాటు లేకుండా చూసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఈ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

# పూర్వవైభం దిశగా ప్రభుత్వ బి.టికళాశాల.

### ప్రభుత్వ అధ్యాపకుల రాకతో కలకలలాడుతున్న బి.టి కాలేజి.



మదనపల్లి జనవరి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణంలోని చారిత్రాత్మక బి.టి కళాశాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో విలీనమయ్యాక పూర్వవైభం దిశగా అడుగులు వేస్తోంది. ఇటీవలే ప్రభుత్వం బీటీ కాలేజీని యూనివర్సిటీగా కూడా ప్రకటించడంతో కాలేజీకి మహర్దశ పట్టనుంది. బీటీ కాలేజ్ బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా మారాక ప్రస్తుత ప్రభుత్వ ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఆనందరెడ్డి, పలువురు ప్రభుత్వ ఆధ్యాపకులు కళాశాలకు బదిలీపై వచ్చి చేరారు. వారి రాకతో కళాశాలలో పగడ్బందీగా వార్షిక విద్యా ప్రణాళిక (ఇన్స్టిట్యూషనల్ ప్లాన్), చక్కని టైం టేబుల్ రూపొందించి తరగతులు, సైన్స్ ల్యాబుల్లో ప్రాక్టికల్స్, కంప్యూటర్ ల్యాబుల్లో అభ్యాసాలు, సభలు, సమావేశాలు నిరంత రాయంగా కొనసాగు తుండంతో కళాశాలలో ఒక నూతన విద్యావాతా వరణం రూపుదిద్దు కుంటున్నది. ప్రస్తుతం కళాశాల అధ్యాపక బృందం ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. మలిగి రాఘవరెడ్డి నేతృత్వంలో విద్యార్థుల ప్రవేశాల ప్రచారం 2024 లో భాగంగా మదనపల్లి ప్రాంతంలోని జూనియర్ కళాశాలలకు పోయి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం తంబళ్ళపల్లెలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు కస్తూరిబా గాంధి బాలికా విద్యాలయకు పోయి అక్కడి సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న సౌకర్యాలు అన్నీ విద్యార్థులకు తెలియ జేశారు. ఘన చరిత్ర కలిగిన బీటీ కాలేజీలో చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు పరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్, కస్తూరిబా గాంధి బాలికా విద్యాలయ ప్రిన్సిపల్ రాణి బీటీ కాలేజీ అధ్యాపకులను విద్యార్థులకు పరిచయం చేసి, ప్రభుత్వ కళాశాలల యొక్క ప్రాధాన్యతను వివరించి చెప్పారు. కార్యక్రమంలో బీటీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా జగదభి రాముని కళ్యాణం





ఒంటిమిట్ట జనవరి 25 తరణం విలేఖరిఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ కుమార్ లు సీతారామ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పచ్చటి మామిడి తోరణాలతో, అరటి పీలకలతో, వివిధ రకాల పుష్పాలతో కళ్యాణ వేదికను టీటీడీ నిర్వహకులు అద్భుతంగా అలంకరించారు. అనంతరం అర్చకులు శ్రీ సీతారామ ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో ఆభరణాలతో అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. అనంతరం అర్చకులు పాంచ రాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యా వచనము, విశ్వక్సేన ఆరాధన, కోదండ రామస్వామికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కము, స్వామి, అమ్మవార్ల వంశవృక్షాలు, కన్యాదానము, మహా సంకల్పము, చూర్ణిక ,ప్రవర, కంకణ పూజ, కళ్యాణంలోని లగ్నఘట్టం, మహా మాంగల్య పూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తుండటంతో జగదభిరాముని పరమ పావనమైన కరముల మీద అర్చకులు అత్యంత భక్తి ప్రభక్తులతో కళ్యాణాన్ని వీక్షించుటకు వచ్చిన భక్తుల సాక్షిగా సీతమ్మ తల్లి మెడలో మాంగళ్యధారణ గావించారు. ఈ సన్నివేశాన్ని భక్తులందరూ నేత్రానంతపర్వంతో తిలకించి తన్మయత్వంలో మునిగిపోయారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి కళ్యాణ ఘట్టంలో పాల్గొని వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు కళ్యాణ అనంతరం టీటీడీ పర్యవేక్షకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, ఆలయ సూపర్డెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, విజిలెన్స్ ఆఫీసర్ గంగులయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్ సాధనకై ఫిబ్రవరి 5న మదనపల్లె లో భారీ ర్యాలీ.

**గోడ పత్రికలు, కరపత్రాలు విడుదల.**

**వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు.**

మదనపల్లె జనవరి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయలను అన్యాయం చేసిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా ఎస్టీ రిజర్వేషన్ సాధనకై మదనపల్లె ఫిబ్రవరి 5 వ తేదిన భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు ప్రకటించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో గోడ పత్రికలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా 2024 ఫిబ్రవరి నెల 5వ తేది 10 గంటలకు స్థానిక అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసి బస్టాండ్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు మరియు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓకు విజ్ఞాపన పత్రము ఇవ్వడం జరుగుతుందని వెళ్ళడించారు. రానున్న ఎన్నికలలోపు వాల్మీకి బోయలను గిరిజనులుగా గుర్తించాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని వైఎస్ఆర్సిపి, తెలుగు దేశం, బీజేపీ పార్టీలను డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో కర్నూల్ బహిరంగసభకు వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి వాల్మీకి బోయలను గిరిజనులుగా గుర్తిస్తామని హామీలు ఇచ్చి నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 1956లో నాటి రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో వాల్మీకి బోయలను రెండు వర్గాలుగా విభజన చేసి నేటికీ కొనసాగిస్తున్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ 2017 డిసెంబరు 12న నాటి సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి




కేంద్రానికి పంపించడం జరిగిందని, ఆ తీర్మానం వెనుక్కు వచ్చిన టిడిపి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో 2019 ఎన్నికలలో ఘోరంగా ఓటమి చెందిందన్నారు. 2022-23లో రాష్ట్రంలో వాల్మీకిబోయల హక్కులపై నిర్వహించిన అధ్యయన కమిటీ నివేధికలపై 2023లోనే అసెంబ్లీ తీర్మానం చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి సిఫారుసు చేస్తు, ఎన్నికల లోపు ఖచ్చితంగా అమలు చేస్తామని మాట ఇచ్చి నేటికి ఆ మాట అమలు చేయలేదన్నారు. ఇప్పటి కైన కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి వాల్మీకి బోయలను గిరిజనులు గా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వీఆర్ఎస్ఎస్ నాయకులు బిగ్గిటి కృష్ణ మూర్తి, గౌరమ్మ, యం. కృష్ణ మూర్తి, కొత్త ఉడుము శంకర, శ్రీరాములు, పొదల రాజేష్, లక్ష్మి నారాయణ లు పాల్గొన్నారు.

# మూతపడ్డ వైయస్సార్ విలేజ్ క్లినిక్

**పేషెంట్లకు తప్పని ఇబ్బందులు**




సిద్ధవటం జనవరి25(తరణం విలేఖరి) ఉప్పరపల్లి లో వైయస్సార్ విలేజ్ క్లినిక్ మూతపడడంతో శాఖరాజు పల్లె, ఉప్పరపల్లి, ప్రాంత వృద్ధులు అవస్థలు పడ్డారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాహంగా గ్రామాల్లో విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేయడంతో ప్రజల వద్దకే వైద్యం వచ్చిందని ఎంతో సంతోషపడ్డామని దీర్ఘకాలిక నొప్పులకు మందు బిల్లల కోసం వస్తే వైద్యశాల మూత పడిందని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ వివరణ కోరగా విలేజ్ క్లినిక్ లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు104 వాహనంలో విధి నిర్వహణలో భాగంగా మోహిద్దీన్ సాహెపల్లి వెళ్లారని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో జరుగుతున్న సెక్టార్ మరొక ఆరోగ్య కార్యకర్త ఉన్నారని ప్రతిరోజు అందుబాటులో వైద్య సిబ్బంది ఉంటారని గురువారం కూడా విధి నిర్వహణలో ఉన్నారని రేపు నుంచి సిబ్బంది ఉంటారని తెలియజేశారు

# మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 23 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

**అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.**

మదనపల్లె జనవరి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 23 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి అన్నారు. గురువారం లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు విజయ వంతంగా పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు విజన్ టెస్ట్ లు పూర్తి చేసిన అనంతరం జాగ్రత్తలు సూచించి వారి ఇండ్లకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఏకైక లక్ష్యం దృష్టి లోపాలను సరిచేసి కంటి వెలుగు ను అందించడమే నన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతొందని పేర్కొన్నారు. ఇందులో కంటి చూపు మంద గించడం, శుక్లం వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా లయన్స్ కంటి ఆసుపత్రి నందు శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సేవలను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంజేఫ్ పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి, జీయస్టి సభ్యుడు




లయన్ మహేష్ , లయన్ వరలక్ష్మి, లయన్ సుధాకర్, లయన్ డాక్టర్ నివేదిత మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గంగాభవానికి ప్రత్యేక పూజలు..

**పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్న వితరణ కార్యక్రమం**



సిద్ధవటం జనవరి 25(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీ బంగారు పేట గ్రామ శివారులో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారికి పౌర్ణమి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి.అమ్మవారికి జలాభిషేకం,పంచామృతాభిషేకం, కుంకుమార్చన పలు అభిషేకాలను నిర్వహించారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మధ్యాహ్నం మాడా పెద్ద సుబ్బరాయుడు,రామకృష్ణల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రజ్ఞ వికాసం పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**డీఈవో శ్రీరామ్ పురుషోత్తం**



రాజంపేట.జనవరి.25 (తరణం ప్రతినిధి)ప్రజ్ఞ వికాస పరీక్షలను ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. గురువారంరాజంపేట పట్టణం లోనీ ఇన్ ఫ్యాంట్ జీసస్ హై స్కూల్ లో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ప్రజ్ఞా వికాసం పరీక్ష కరపత్రం జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం, ఆర్ ఐ పి ఈ భానుమూర్తి రాజు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల ఉపాధ్యాయ పోరాట పటిమ వున్న సంఘాలు ఇలాంటి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు చాలా స్ఫూర్తి దాయకమన్నారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ, యు టి ఎఫ్ సంఘాలు పోరాటాలే కాకుండా ఇలాంటి కాంపిటేటివ్ పరీక్షలు మరిన్ని నిర్వహించాలని, విద్యార్థులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మీ యొక్క ప్రతిభను కనబరచాలని అన్నారు. విద్యార్థుల ,ఉపాధ్యాయ సమస్యలపై రాజలేని పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ విద్యారంగ అభివృద్ధి కోసం పోరాటాలు కాకుండా అనేక సూచనలు ప్రత్యామ్నాయ విధానాలు సూచిస్తున్నాయన్నారు. పదవ తరగతి విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. కావున ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులు సహకరించి విద్యార్థులను పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం కోసం సహకరించాల న్నారు.అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రజ్ఞా వికాసం పరీక్ష సమాచారం కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించలన్నారు.రాయచోటి యుటిఎఫ్ జబీర్ 9849534690, ఎస్.ఎఫ్.ఐ, నరసింహ 9010627332,రాజంపేట యుటిఎఫ్ వెంకట సుబ్బయ్య 9966842163, ఎస్.ఎఫ్. ఐ రమణ, 9014709993, పెనగలురు యుటిఎఫ్ హరి ప్రసాద్ 9440181800,చిట్వేల్ ఎస్.ఎఫ్.ఐ భరత్. 7799637456పుల్లంపేట యుటిఎఫ్ సివి.రమణమూర్తి 8179769618, నందలూరు. యుటిఎఫ్ 9491420480 సంప్రదించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంఈఓ సుబ్బరాయుడు, నందలూరు ఎంఈఓ నాగ సుబ్బయ్య ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జస్వంత్, ఎస్.ఎఫ్. ఐ నాయకులు చంగయ్య, సుమంత్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా, ఉరుసు మహోత్సవం



సిద్ధవటం జనవరి 25 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం నే క నా పురం గ్రామ పంచాయతీలో వెలిసిన, సయ్యద్ ఖాదర్ బాబా దర్గా నందు గురువారం ఘనంగా ఉరుసు మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు మత గురువు దస్తగిరి మాట్లాడుతూ,9 వ వార్షికోత్సవం సందర్భంగా అల్లా అనుగ్రహంతో సదింపుల కార్యక్రమం ప్రత్యేక నవాజ్ ప్రార్థనలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కుల మత తేడా లేకుండా అందరూ పాల్గొని అల్లా అనుగ్రహం తీసుకోవాలని దర్గా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయపడాలని తెలియజేశారు చుట్టుపక్కల పల్లె ప్రాంతాల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# అయోధ్యలోని శ్రీరామ మందిరం నభూతో నభవిష్యత్తు.

**చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని**

**బాల రాముడికి ప్రార్థనలు.**

**టీడీపీ నాయకులు కె. అమరనాథ్.**

మదనపల్లె జనవరి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అయోధ్యలోని శ్రీరామ మందిరం నభూతో నభవిష్యత్తు అన్న రీతిలో ఉందని టీడీపీ నేత, హిందూ ట్రేడింగ్ కంపెనీ నిర్వాహకులు కె. అమరనాథ్ కితాబు నిచ్చారు. గురువారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అయోధ్యలోని బాల రాముడి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నాయకులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికి బాలరాముడి దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించి, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పం తో కుటుంబ సభ్యులతో కలసి అయోధ్యకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ విజయం సాధించి,



చంద్రబాబు ను ముఖ్యమంత్రిగా చూడాలని బాలరాముడిని వేడుకున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మదనపల్లి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో పంచలోహ శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయుడి విగ్రహాలను అందజేసి శ్రీరాముని గొప్పతనాన్ని విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమరనాథ్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# భాకరాపేట చెక్ పోస్టు వద్ద రూ.70 లక్షలు పట్టివేత

సిద్ధవటం జనవరి 25(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీలో ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న 70 లక్షలు రూపాయలు నగదు పట్టుకుని సీజ్ చేసినట్లు సిద్ధవటం ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గురువారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా తాడిపత్రికి చెందిన వెంకట నారాయణ రెడ్డి తిరుపతిలో ఉన్న స్థలాన్ని అమ్మి రూ.70 లక్షలు నగదును తన వాహనంలో తీసుకుని వెళ్తున్నాడన్నారు. నగదుకు సంబందించిన ఎలాంటి ఆధారాలు చూపక పోవడంతో రూ.70 లక్షల నగదును ఇన్కమ్ టాక్స్ అధికారులకు అప్పగించనునట్లు ఎస్సై తెలిపారు.

# “గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు”.

గణతంత్రపు ఘంటారావం
ప్రతి గుండెలో మ్రోగంగా,
సువర్ణ కాంతుల్తో ప్రకాశిస్తూ
రెపరెపలాడింది మన మువ్వన్నెల జెండా..!
భారతమాత దాస్య స్పృంకళాల విముక్తికై
ధన మాన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల
త్యాగఫలాలకు చిహ్నమై
ప్రతి ఇంటిపై సువర్ణ కాంతుల్తో
ప్రకాశిస్తూ దీవిస్తుంది మన మువ్వన్నెల జెండా..!
కాశ్మీర్ నుండీ కన్యాకుమారి వరకు
భిన్న సంస్కృతుల సమాహారం
స్వాగతం పలకగా ....
త్యాగధనుల ఆశయాలను తనలో నిలుపుకొని
పేదల ముంగిట్లో సుఖసంతోషాల రంగవల్లులు దిద్దగా
ఎగురుతుంది మన మువ్వన్నెల జెండా..!
మనం భారతీయులం.
భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రపంచానికి చాటుతూ
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను
వృధా పోనివ్వబోమని ప్రతిజ్ఞ చేద్దాం.
భవిష్యత్ తరాలు
తమ జీవితాలను స్వేచ్ఛగా గడపడానికి
ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని
మనసారా కోరుకుందాం.
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.
అందరికీ తెలుపుకుందాం.
కదలండి, కలసి రండి,
కర్తవ్యాన్ని భుజస్కంధాలపై నిలుపుకుంటూ.



శ్రీమతి మంజుల పత్తిపాటి ( కవయిత్రి)
చరవాణి 9347042218

# దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి ఒక్క ఓటుకే ఉంది..

## యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి.. కలెక్టర్ హరినారాయణన్







నెల్లూరు జనవరి 25(తరణం బ్యూరో )భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన అత్యంత విలువైన ఓటుహక్కును నైతిక విలువలతో ప్రతిఒక్కరూ వినియోగించుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్‌వో లవన్న, ఆర్డీవో మలోల ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. 1949 నవంబరు 26న మన రాజ్యాంగం ఆమోదం పొందిన తరువాత 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఆవిర్భావమైందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకున్నట్లు చెప్పారు. మనం నిర్వహించుకునే సంక్రాంతి,

ఉగాది,మదర్స్‌డే, ఉమెన్స్‌డే వంటి ప్రముఖ కార్యక్రమాలతో పాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, సుమారు 96కోట్ల ఓటర్లు ఉన్న మన దేశంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా గుర్తుపెట్టుకుని జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం మనందరి గర్వకారణంగా భావించాలన్నారు. భారతదేశాన్ని ఒక శక్తివంతమైన దేశంగా తయారుచేసి అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి దేశాన్ని కాపాడుకునేందుకు మనపెద్దలు మనకు కల్పించిన ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. "ఈ దేశం మనకు ఏమి ఇచ్చిందని కాకుండా, దేశానికి మనం ఏమి ఇచ్చాం" అనే ప్రముఖ రాజకీయవేత్త జోసఫ్ కెనడి పిలుపును అందరూ అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. మన దేశం భావిభారత తరాలకు కూడా ప్రజాస్వామ్య విలువలను అందించేలా, అత్యంత శక్తివంతమైన దేశంగా తయారయ్యేలా యువతీ యువకులు తమ ఓటుహక్కును నైతిక విలువతో ఉపయోగించుకుని మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువతపై వుందని, ఓటుహక్కుతోనే సరైన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం వుంటుందన్నారు. ఐదేళ్లకొకసారి వచ్చే ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మనందరం స్వేచ్ఛగా జీవించాలంటే మెరుగైన ప్రభుత్వ పరిపాలన అవసరమని, అది కేవలం ఓటుహక్కు ద్వారానే సాధ్యమని, సరైన పద్ధతిలో విలువైన ఓటుహక్కును అందరూ వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్ధాలుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న సీనియర్ సిటజన్లు కెవి చలమయ్య, జగన్నాధం, అరుణాచలం తదితరులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు కెవి చలమయ్య ఓటు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తొలిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థుల ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకున్నారు. ఓటుహక్కును అమ్ముకుంటే మనల్ని మనం అమ్ముకున్నట్లేనని, బాగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుని ఓటుహక్కు వినియోగించాలన్న గొప్ప సందేశంతో విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో వివరించారు. ఓటు గొప్పతనాన్ని వివరించిన కృష్ణచైతన్య కళాశాలకు చెందిన లక్ష్మీ నరసింహ, వర్ష, సాదిక్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నుడా వీసీ బాపిరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ సుబహాన్, మున్సిపల్ అడిషనల్ కమిషన్ శర్మద, నెల్లూరు రూరల్, అర్బన్ తహశీల్దార్లు నిర్మలానంద బాబా, సోమ్లానాయక్, ఎంఇవో తిరుపాల్, ఎన్‌ఐసి డిఐఓ సురేష్, డిటిసిపివో దేవీకుమారి, రెవెన్యూ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

## మదనపల్లె ఆర్టీఓ శివలింగయ్య. ఘనంగా శ్రీ మదనపల్లి జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు. అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.




మదనపల్లె జనవరి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విద్యార్థులు క్రమ శిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మదనపల్లె రోడ్డు రవాణా శాఖ అధికారి శివలింగయ్య సూచించారు. గురువారం పట్టణంలోని శేషసాయి కళ్యాణ మండపం నందు శ్రీ మదనపల్లి జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆర్టీఓ శివలింగయ్యతోపాటు గౌతమ్ హైస్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ నారాయణ, వి.ఎస్.ఆర్ గ్రాండ్స్ అధినేత డాక్టర్ సుధాకర్ రెడ్డి, ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ శంఖారపు స్వాతి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి ఆనంద్, టూటౌన్ రైటర్ రామ్మూర్తి, గుడ్ విల్ కంప్యూటర్స్ నిర్వాహకులు అజయ్ కుమార్, అక్షర కోచింగ్ సెంటర్ నిర్వాహకులు హరి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీవో శివలింగయ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి సిద్ధ మవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. యువత కు క్రమశిక్షణ, చదువు ముఖ్యమని, ఏదయినా సాధించడానికి, కోల్పోవడానికి ఉన్నది ఒకే జీవితం అని గుర్తు చేశారు. విద్య ను బోదించే గురువులను ఎప్పటికి గౌరవించు కోవాలని స్పష్టం చేశారు. ముఖ్యం గా 18 ఏళ్ళ నిండిన వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోని వాహనం నడపాలని, హెల్మెట్, సీటు బెల్ట్ పెట్టు కోవాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాధన్నారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరై అధ్యాపకులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని అటు కళాశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి భావజాలను నేర్పుతున్న శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన చేస్తు న్నామని, తద్వారా పట్టణంలో ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఉత్తమ ఫలితాలతో పాటు కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఇందుకు కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అతిధులు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ రెడ్డి, డైరెక్టర్ నాగిరెడ్డి మరియు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికి సేవ చేయాలనే తపన ఉండాలి

## వీరబల్లి ఎం పి పి గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి




అన్నమయ్య జనవరి 25 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలం లో ఉన్నప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-2పీఓ రఘురామయ్య గారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి వీరబల్లి మండల ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సేవ చేయాలనే తపన ఉండాలని, సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన నాయకత్వ లక్షణాలు వస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు తెలుస్తాయని తెలియజేశారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్, పీ ఓ, ప్రిన్సిపాల్ రఘురామయ్య మాట్లాడుతూ, విద్యార్థులతో కలగలిసి వెళ్లడం వలన ఐకమత్యం పెరుగుతుందని అందరిలో ఎలా మెలగాలో తెలుస్తుందని, పల్లెప్రాంతాలలో సమస్యలు వాటి పరిష్కారాలు కనుగొనవచ్చన్నారు .అప్పుడే కుటుంబం, సమాజం,సామాజిక బాధ్యత, తెలుస్తాయని వరదలు విపత్తులు ప్రమాదాలు సంభవించినప్పుడు సహాయం చేసే గుణం ఏర్పడుతుందని తెలియజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు వజ్రాయుధంతో సమానమని, సరైన వ్యక్తిని ఓటు ద్వారా ఎన్నుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం వాలంటీర్లకు తినుబండారాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 పీఓ శ్యామసుందర్ రెడ్డి ,భాస్కర్ రాధాకృష్ణ, రమేష్ రాజు, ప్రసాద్ చంద్రశేఖర్ రెడ్డి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించిన సుగవాసి బాలసుబ్రమణ్యం



అన్నమయ్య జనవరి 25(తరణం బ్యూరో) గురువారం టీడీపీ సీనియర్ కార్యకర్త ఇడగొట్టు కృష్ణయ్య భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం నివాళులు అర్పించారు. అన్నమయ్యజిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం గోరాంచెరువు లో టీడీపీ సీనియర్ కార్యకర్త ఇడగొట్టు కృష్ణయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కృష్ణయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో టిడి పి కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు

# కబ్జాదారులకు వత్తాసుపలుకుతున్న కడప తహాసీల్దార్

## -కోర్టు ఆర్డర్ ఉన్న పట్టించుకోని అధికారులు.
## -ఖబ్జాదారులనుండి స్థలాన్నికాపాడి శోభారాణికి న్యాయం చేయాలి.
## -రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ నగరకార్యదర్శి వర్గ సభ్యులు, టూటౌన్ జోన్ కార్యదర్శి తస్లీమ్.




కడప, చిన్న చౌక్, జనవరి -25-(తరణం విలేఖరి)-కడపనగరంలోని 34వ డివిజన్ ఖలీల్ నగర్ లో అన్ని ఆధారాలతోవున్న తమస్థలాన్ని కబ్జాకోరునుండి కాపాడాలని పలుదఫాలుగా కడప తహసిల్దార్ దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకుండా కబ్జాకోరులకే వత్తాసు పలుకుతున్నారని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆ పార్టీ టూ టౌన్ జోన్ కార్యదర్శి నగరకార్యదర్శి వర్గ సభ్యులు తస్లీమా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవిలు తెలిపారు. ఈ సందర్భంగా తస్లీమ్ మాట్లాడుతూ, కడప నగరం లోని 34 వ డివిజన్ ఖలీల్ నగర్ లో 59/బి1బి1,59/బి2బి2 సర్వే నెంబర్లలో 1968లో ఆనాడు ఎమ్మెల్సీగా పనిచేసిన స్వర్ణ నాగయ్యకు ఆనాటి ప్రభుత్వం 5 ఎకరాలస్థలం కేటాయించిందని అందులో వారి కుటుంబసభ్యులు అందరి భాగపరిష్కారాల అనంతరం శోభారాణికి దాదాపు 37 1/2 సెంట్ల స్థలం వచ్చిందని ఆ స్థలాన్ని స్థానిక వైసీపీ పార్టీకి చెందిన కొంతమంది రెవిన్యు అధికారులతో మీలాకతయి ఆ స్థలాన్ని (శోభారాణికి సంబంధించిన) దౌర్జన్యంగా కబ్జాచేసి ఆమెపై బెదిరింపులకు పూనుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం ఆ స్థలంపై కోర్టుఆర్డర్ కూడా ఉన్నప్పటికి,కోర్టుఆర్డర్ ను సైతంకాదని దౌర్జన్యంచేసి ఆక్రమించుకున్నారని తెలిపారు. మాస్థలం మాకు ఇప్పించాలని అనేకదఫాలుగా కడప జిల్లాకలెక్టర్, తహసిల్దార్, ఆర్డీవోలకు అన్ని ఆధారాలతో విన్నవించుకున్న పట్టించుకోకపోవడంలేదని, దీనినిబట్టి చూస్తుంటే కడప తాసిల్దార్ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నట్లు అనిపిస్తున్నదని వారు అన్నారు. కోర్టుద్వారా ఆర్డర్ తీసుకు వచ్చినాకూడా ఆమెపై దౌర్జన్యంచేస్తున్న వారినుండి ఆస్థలాన్ని కాపాడాల్సిన అధికారులే అధికారపార్టీవారు కావడంతో వారికే వత్తాసుపలకటం చూస్తుంటే ఎంతగా దిగజారిపోయారని, పేదదళితురాలైన శోభారాణికి లాంటి వాళ్లకు ఎలా న్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించకపోతే ఎమ్మార్వో కార్యాలయంవద్ద ప్రజాసంఘాలను, రాజకీయ పార్టీలను కలుపుకొని శోభారాణితోకలసి ఆమరణ నిరాహారదీక్ష చేపడుతామని అన్నారు. ఇప్పటికైనా కడప తహసిల్దార్ శోభారాణి స్థలం ఆక్రమించుకున్నవారిపై భూకబ్జాకేసు నమోదుచేసి, వారిపై కఠినమైనచర్యలు తీసుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ బేగం, కరిముల్లా మొదలగువారు పాల్గొన్నారు.

26 .01_Thur-Tharanam 1-8.qxd 1/25/2024 6:40 PM Page 5



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవము



శేరిలింగంపల్లి, జనవరి 25 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని భేల్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చంచల్ గూడ విచ్చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమ్తుల్ రహీం గజాలా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ..దీనియొక్క ప్రధాన ఉద్దేశ్యం, యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొనటం, అర్హులైన ఓటరు నమోదు పెంచడం, ఓటుహక్కు ప్రాథమిక హక్కు అనే అంశంపై దృష్టి సారించడంపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం" అని అన్నారు. "2011 సంవత్సరము నుండి 'జాతీయ ఓటర్స్ డే' అవగాహన కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా జనవరి 25 నాడు ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఎన్నికల సంఘంవారు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం 'ఓటింగుకు మించినది మరేదీ లేదు - నేను తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకుంటాను'. 'ఓటుహక్కును వినియోగించుకునే రోజు భారతదేశం ప్రజాస్వామ్యాన్ని జరుపుకొనే రోజు' అని అనడంలో సందేహం లేదు. భారత దేశం ప్రజాస్వామ్య దేశం. ప్రతి భారత పౌరునికి ప్రాథమిక ఓటుహక్కు ఉంది. దేశానికి నాయకత్వం వహించడం, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడం, జనుల జీవన స్థితిగతులలో మార్పులు తీసుకురావడం మొదలైన వాటిలో సమర్థుడని భావించిన వారినే తమ నాయకునిగా ఎన్నుకునే హక్కు అతనికి లేదా ఆమెకు ఉంది. ఒకసారి ఆలోచించండి. మనం ముందుకు వచ్చి సరైన నాయకుడిని ఎన్నుకోకపోతే దాని ప్రభావం ప్రజలపై పడుతుంది" అని అన్నారు. గతంలో ఓటరు అర్హత వయసు 21 సంవత్సరాలు కాగా, 1988 నుండి దానిని 18 సంవత్సరాలకు తగ్గించారు. సాధారణంగా ఎన్నికల కమిషన్ ఒక వ్యక్తి అతను నివసించే ప్రదేశంలో ఓటు వేయడానికి అనుమతిస్తుంది. వేర్వేరు ప్రాంతాల్లో రెండవసారి ఓటు వేయడానికి అనుమతించదు. ఒకవేళ రెండవ ఓటు వేసినట్టు ఎన్నికల కమిషన్ గుర్తించినట్లయితే, దానిని నేరంగా పరిగణిస్తుంది. ఎన్నికల సంఘం ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి ఎన్నికల ముందు కూడా ఓటర్ల జాబితాను సవరిస్తుంది. ఓటింగ్ సమయంలో ఓటరు గుర్తింపు కార్డు లేకపోయినా మీ పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, ఆహారము కార్డు మొదలైన వాటిని చూపించి మీ ఓటుహక్కును వినియోగించు కొనవచ్చును అని భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25 న ఏర్పాటు చేయబడింది. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతముగా నిర్వహించేందుకు రాజ్యాంగం ఏర్పాటు చేసిన స్వతంత్ర వ్యవస్థ, ఇది ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. దేశంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్రాల శాసన సభలు, శాసన మండళ్ళకు జరిగే ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. ఈ ఎన్నికల నిర్వహణలో పర్యవేక్షణ, మార్గనిర్దేశత్వం, నియంత్రణ చేయవలసిన బాధ్యతను రాజ్యాంగం కమిషన్ పై ఉంచింది, ఎన్నికల కమీషన్ ఏర్పడినపుడు ఒక కమీషనరు మాత్రమే ఉండేవారు. కాలక్రమేణా కమీషన్ విస్తరించి మరో ఇద్దరి కమీషనర్ల నియామకం జరిగింది. కమీషన్ అధినేతను ప్రధాన ఎన్నికల కమీషనర్ అంటారు. రాష్ట్రాలలో మరో ఎన్నికల కమీషన్ ఉంటుంది. ఈ కమీషన్ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తుంది. జాతీయ ఎన్నికల కమీషనుకు ఉన్న అన్ని అధికారాలు రాష్ట్ర ఎన్నికల కమీషనుకు కూడా ఉంటాయి. జాతీయ ఎన్నికల కమీషనర్ లను రాష్ట్రపతి నియమిస్తారు. పదవీకాలం ఆరు సంవత్సరములు లేదా ఆ వ్యక్తి కి 65 సంవత్సరాల వయసు వచ్చే వరకు ఏది ముందైతే అది. ఎన్నికల సమయంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే లక్షలాది మంది సిబ్బంది యావత్తు తాత్కాలికంగా ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కమీషనరు అదుపాజ్ఞలలో పనిచేస్తారు. దీని ముఖ్యమైన కార్యకలాపాలు రాజకీయ పార్టీలకు గుర్తింపును ఇవ్వడం, రద్దు చేయడం. ఎన్నికల ప్రణాళికను నిర్ణయించడం, ప్రకటించడం, అమలు చేయడం. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేయడం, అతిక్రమించిన వారిపై చర్యలు చేపట్టడం. స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడం. ఎన్నికల కమీషన్ వారు ఎన్నికల నిర్వహణను సంస్కరిస్తూ కొన్ని చర్యలు చేపట్టింది. అవి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను ప్రవేశ పెట్టడం, రాజకీయాలలో నేరస్థులను అడ్డుకోవడం, ఓటరు గుర్తింపు పత్రాలను ప్రవేశ పెట్టడం, ఓటర్ల జాబితాలను ఎలక్ట్రానీకరణ చేయడం,18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించడం లాంటి చర్యలు చేపట్టడం జరిగింది" అని తెలిపారు.18 సంవత్సరాల వయసు నిండిన యువత ఓటరుగా నమోదు అయ్యేందుకు ఫార్మ్ నెంబర్ ఆరు ను నింపి ఓటరు నమోదు చేసుకోవాలి అని కోరారు. అలాగే ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికలలో పాల్గొని నీతి, నిజాయితీ, నిబద్ధత, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా, పోటీలో నిలబడిన అభ్యర్థులు ఇచ్చే తాయిలాలకు లొంగకుండా, ఎటువంటి ప్రలోభాలకు, వత్తిళ్ళకు గురికాకుండా, నిర్భయంగా సమర్థత కలిగిన అభ్యర్థులను ఎన్నుకొని దేశాభివృద్ధిలో పాలు పంచుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ఠ పరచాలి" అని కోరారు. పాల్గొన్న వారందరూ చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో జాతీయ ఓటర్ దినోత్సవం



నిర్మల్ జనవరి 25(తరణం బ్యూరో)జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలురు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం జరిగింది యువతి యువకులు ఓటు నమోదు కార్యక్రమం 18 సం.లు నిండిన వాళ్లకి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తహశీల్దార్,మండల విద్యాశాఖాధికారి ఉదయ్ రావు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ సౌద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు జ్యోతి పాఠశాల కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్లోజాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ




ఖానాపూర్ జనవరి 25(తరణం బ్యూరో) జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు 18 సంవత్సరాల నుండి వారు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు ఖానాపూర్ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ కార్యక్రమం.నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించామని అన్నారు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఎంపిడిఓ మల్లేశం ఎస్సై లింబాద్రి డిప్యూటీ ఎమ్మార్వో మంజుల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం రాజేశ్వర్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, రెవెన్యూ అధికారులు సిబ్బంది, మెప్మా సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదపు అంచులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కంబాలు



ఖానాపూర్ జనవరి 25(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ గోదావరి నది తీరాన గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కంబాలు ప్రమాదపు అంచులో ఉన్నాయి రైతుల వ్యవసాయ భూములకు నీరు అందించే మోటార్లు అనేకంగా ఈ ప్రాంతంలో ఉన్నాయి గోదావరి పరివాహక ప్రాంతమంతా వ్యవసాయ భూములు ఉండటం వల్ల 11 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి కరెంటు మోటార్లకు కనెక్షన్లు ఇచ్చారు దీంతోపాటు అక్కడక్కడ పంట పొలాల ప్రక్కల తో పాటు ఎల్లమ్మ దేవాలయం ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వంగిపోయి ప్రమాదాన్ని సూచిస్తున్నాయి ఎప్పుడు పడిపోతాయో తెలియని స్థితిలో ఉన్నాయి ఈ గోదావరి ప్రాంతంలో వ్యవసాయ పనులే కాకుండా వ్యక్తులు చనిపోతే స్మశాన వాటిక వైకుంఠధామం ఇదే ప్రాంతంలో ఉండడం వల్ల గోదావరి స్నానాలకు వంటలకు ఇక్కడికి చేరుకుంటారు అలాగే ఎల్లమ్మ విఠలేశ్వర పోచమ్మ దేవాలయాలు ఉండడంవల్ల గంగా మాత మొక్కుబడుల కోసం కుటుంబాలు ప్రతి శుక్రవారం బుధవారం వందల సంఖ్యలో తరలివచ్చి వంట వర్క్ చేసుకుంటారు వంటషెడ్లకు ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్లు కూడా ఒరిగిపోయి ఉన్నాయి దీంతో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణం నష్టం జరిగే అవకాశం ఉంది అని ఈ ప్రాంత ఆలయాల కమిటీలు రైతులు అన్నారు ఖానాపూర్ విద్యుత్ అధికారులు వెంటనే గోదావరి పరివాహక ప్రాంతంలో గల ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ స్తంభాలను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేసి ప్రాన నష్టం కలగకుండా కాపాడాలని హిందూ ఉత్సాహ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు విడిసి అధ్యక్షులు సతీష్ రావు దేశ్పాండే సింగూరవి ఘంటసాల గంగాధర్ దాసరి రాజన్న తదితరులు కోరుతున్నారు ఈ మేరకు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు

# శ్రీకృష్ణ దేవాలయంలో ఘనంగా శ్రీరాముడు పూజలు



శేరిలింగంపల్లి, జనవరి 25 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ ప్రేమనగర్ బి బ్లాక్ లో అయోధ్య శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు చిన్నారులు ఆటపాటలతో అలరించారు ఐదు వందల సంవత్సరాల కల నెరవేరి శ్రీరాముడి సొంత గ్రామంలో గుడి నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నామని శ్రీకృష్ణ దేవాలయ కమిటీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఎస్సై దశరథ్. ఎస్.ప్రభాకర్, ఎం.కృష్ణ, ఎస్.సంజీవ్, ఎం.జనార్ధన్, ఎం.సుభాష్, ఎం.వెంకటేశ్వలు, ఎం.బల్ రామ్, పీ.వెంకటేష్, జర్నలిస్టు విజయ్, ఎం.మల్లేష్, సిహెచ్.ఈరన్న, సిహెచ్ ఆంజనేయులు, రాజమౌళి, రాములు, జనార్ధన్, మహిళాలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 14 వ జాతీయ ఓటరు దినోత్సవం




నిర్మల్ జనవరి 25(తరణం బ్యూరో)స్థానిక సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా పాలనాధికారి అధ్యక్షతన 14 వ జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఓటు నమోదు, వినియోగం పై చిన్నారులు నాటిక రూపంలో ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సా%శీ%గ్వాన్ మాట్లాడుతూ ఓటు నమోదు పై జిల్లా వ్యాప్తంగా ఎన్నో రకాల అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగిందని, ఓటరు నమోదుకు వివిధ స్థాయిల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా ఓటును పొందిన వారు కచ్చితంగా ఓటును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ను, దివ్యాంగులను, నూతనంగా ఓటును నమోదు చేసుకున్న యువతను, ట్రాన్స్ జెండర్స్ ను శాలువాతో సన్మానించారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ జిల్లాస్థాయి అధికారులు,, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిపై తేనెటీగల దాడి



(మెదక్ జిల్లా) జనవరి 25 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నార్సింగీ కి చెందిన కొంతమంది వడ్డెర కాలనీవాసులు చెట్టు కింద గుంపులుగా ఉండడంతో ఒక్కసారిగా చెట్టు పై నుండి గుంటిఈగీలు వారిపై దాడి చేశాయి అదే సమయంలో పక్కనే ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థులు భోజన సమయంలో బయటకు రావడంతో ఒక్కసారిగా విద్యార్థులపై కూడా దాడి చేశాయి దీంతో విద్యార్థులు అక్కడికి వచ్చిన వడ్డెర కాలనీవాసులు గాయాల పాలు కావడంతో స్థానిక ప్రభుత్వ దావకానకు తరలించారు డాక్టర్ రవికుమార్ వీరికి వైద్యం అందించి108 అంబులెన్స్ సమాచారం అందించి అంబులెన్స్ ద్వారా వారిని ఆసుపత్రికి తరలించారు, గాయలపాలైన వృద్ధులను అక్కడి నుండి మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆస్పత్రిలో విద్యార్థులకు స్థానిక వైద్యాధికారి రవికుమార్ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్ద గుంటి ఈగలు దాడిలో విద్యార్థులు కాలనీవాసులు స్వల్పంగా గాయపడ్డారని వారికి వైద్యం అందించి ఇబ్బందులు లేకుండా చేయడం జరిగిందని ఎక్కువగా గాయాలు ఉన్న వారిని మెదక్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు,

# ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

## ఆటో డ్రైవర్ల సమావేశంలో ఎస్సై లింబాద్రి



ఖానాపూర్ జనవరి 25(తరణం బ్యూరో) ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఖానాపూర్ ఎస్సై లింబాద్రి అన్నారు స్థానికఎ ఎం కే ఫంక్షన్ హాల్ లో పట్టణ ఆటో డ్రైవర్ ,రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది, ఆటోపై జీవనం సాగించే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఆర్సి సంబంధిత పత్రాలు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత అంశాల దృష్టిలో పెట్టుకొని ఆటోని నడుపుతూ ప్రజలకు ఇబ్బంది జరగకుండా సురక్షితంగా ఉండాలని అన్నారు క్షేమంగా ప్రజలను ఇంటికీ చేర్చాలని అధికలోడు లెక్కా కు మించి ప్రయాణికులనుఆటోలో కుక్క రాదని అన్నారు డ్రైవర్లు సురక్షితంగా నడిపితేనే ప్రయాణికులు క్షేమంగా ఇల్లు చేరుతారని ఎస్ఐ లింబాద్రి తెలిపారు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్ట రిత్యా చర్యలు తీసుకోబడుతుందని చెప్పారు

# ఆరోగ్యశ్రీ సేవలు ఇబ్బందులు లేకుండా చూడాలి

## ఏఐటియుసి

కడప జనవరి 25 (తరణం విలేకరి)రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రిలు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపి వేస్తున్నట్లు చెప్పడంతో పేద, సామాన్య మద్దతురగతి ప్రజలు ఇబ్బందులు లేకుండా పెండింగ్లో ఉన్న బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కడప రైల్వేస్టేషన్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ప్రవేటు ఆస్పత్రులకు రూ.50 నుంచి రూ.100 కోట్ల మేర ప్రభుత్వం నిధులు బకాయి ఉందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వేయి కోట్లకుపైగా బిల్లులను పెండింగ్లో పెట్టింది.గత నెలలో సేవలు బంద్ చేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు హెచ్చరించడంతో కొంత వరకు పెండింగ్ బకాయిలు ప్రభుత్వం చెల్లించిందన్నారు. మిగిలిన పోయిన నిధులు డిసెంబరు 31లోగా చెల్లిస్తామని హామీ ఇచ్చిందని,ప్రభుత్వం ఇచ్చిన హామీ రోజులు గడుస్తున్నా నెరవేరకపోవడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలు గొప్పగా చేస్తున్నామని రెండు దపాలుగా తన సచివాలయ వాలంటీర్ల ద్వారా గుర్తింపు కార్డులు సరఫరా చేసి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు.గురువారం

ఉదయం నుంచి కొత్తగా వచ్చే రోగులకు వైద్య సేవలను నిలుపుదల చేస్తున్నట్లు, రోగుల రిజిస్ట్రేషన్లు కూడా ప్రారంభించమని ఆస్పత్రులు ప్రతినిధులు చెబుతున్నారని ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.ఆస్పత్రుల్లో వైద్య




సేవలు నిలిపేయడం వల్ల పేద, మధ్యతరగతి, సామాన్య తరగతులు రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని, అత్యవసర శస్త్ర చికిత్సలను ఆరోగ్య శ్రీ పథకంలో చేయకుండా నిలిపేస్తే రోగులు మరింత ఇబ్బందిపడే అవకాశముంది,దీనిపై ప్రభుత్వం తక్షణమే తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గూడ్సుల్ హనుమాన్ యూనియన్ నాయకులు మా భాష, చిన్న ఓబులేసు,సుబ్బారామ్, నాగేంద్ర,గంగయ్య, రంగనాయకులు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం .




కమలాపురం, జనవరి 25(తరణం విలేకరి) కమలాపురంలోని సి ఎస్ ఎస్ ఆర్ మరియు ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి. వి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల లో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రసంగం కార్యక్రమాన్ని ప్రసారం చేయడం జరిగింది. దాదాపు 11 నుంచి 12గంట లవరకు కొనసాగిన ఆయన ప్రసంగాన్ని విద్యార్థులు ఆసక్తికరంగా విన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పకుండా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి, అదేవిధంగా ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి అని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డా. పల్లా కృష్ణ మాట్లాడుతూ కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువతీయువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునే ముందు బాగా ఆలోచించి, ఆచితూచి ఉన్నత ఆశయాలను దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉన్నటువంటి నాయకులను ఎన్నుకోవలసినటువంటి బాధ్యత మన అందరి పై ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో , ఆర్వో అధికారుల సమక్షంలో ఎమ్మార్వో ఆఫీస్ నుంచి నగర పంచాయితీ వరకు ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సీ.అయ్యవారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు ఓటే ఆయుధంగా మన ఓటును మనం వినియోగించుకోవాలని తెలియజేశారు. మరో ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా పవిత్రమైనదని దాని సద్వినియోగం చేసుకున్నప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డి.వినయ్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ

## ప్రత్యేక ఎన్నికల అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో.

కమలాపురం, జనవరి 25(తరణం విలేఖరి)కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవకార్యక్రమం.కమలాపురం నియోజకవర్గ ప్రత్యేక ఎన్నికల అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, విద్యార్థులచే భారీ ర్యాలీగా మండల రెవెన్యూ కార్యాలయం నుంచి నగర పంచాయతీ కార్యాలయం వరకు రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద మానవహారంగా నిలుచని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని, ఓటు మన హక్కు అని విద్యార్థులు నినాదాలు చేసారు. ప్రత్యేక ఎన్నికల అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాం అన్నారు ,ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి యువతను ప్రోత్సహించేందుకు ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఇది యువతకు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా ఓటు హక్కు ప్రాథమిక హక్కు అనే అంశంగా దృష్టి సారిస్తుంది,ఇంతకు ముందు ఓటరు అర్హత వయసు 21 కాగా 1988లో దానిని 18 ఏళ్లకు తగ్గించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ



ఓటు హక్కు నమోదు చేసుకోవాలి. పాల్గొన్న ఎమ్మార్వో సరస్వతి, కార్యాలయ సిబ్బంది అధికారులు. స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులు. గురుకుల పాఠశాల విద్యార్థులు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు. ప్రైవేటు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు జనవరి 25(తరణం బ్యూరో )రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి, మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.గురువారం ముత్తుకూరు తాసిల్దార్ కార్యాలయంలో వైయస్సార్ నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 ఏప్రిల్ 11 నాటికి 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు. ఈ మేరకు జిల్లాలో నాలుగవ విడత వైయస్సార్ ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు రూ. 270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో నాలుగు విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది మహిళలకు 1074.39 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజక వర్గం లో 4,063 గ్రూపులకు 122.37 కోట్లు జమ చేసామని మంత్రి కాకాణి



వివరించారు.ప్రతి కుటుంబం వద్దకు వాలంటీర్లు వచ్చి వారికి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియచెప్పి, వాటిని వారి ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా పెన్షన్లను ఇచ్చిన మాట ప్రకారం 3,000 రూపాయలకు పెంచి అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, మత్స్యకార భరోసా, వైయస్సార్ చేయూత వంటి మరెన్నో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంత గ్రామాల్లో నివసిస్తూ తెల్ల రేషన్ కార్డులు కలిగియున్న మత్స్యకారేతర కుటుంబాల వారికి మత్స్యకారేతర ప్యాకేజీ అందించామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లను, సైడ్ కాలువలను నిర్మించామని తెలిపారు. త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లను చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీనిచ్చారు.చివరిగా మంత్రి వివిధ బ్యాంకుల ద్వారా 32 స్వయం సహాయక గ్రూపులకు నాలుగు కోట్ల రూపాయలు చెక్కును, స్త్రీ నిధి కింద నాలుగు కోట్ల 20 లక్షల రూపాయల రుణ చెక్కులను మహిళలకు అందజేశారు. వైయస్సార్ ఆసరా నాలుగో విడత కింద 790 సంఘాలకు ఐదు కోట్ల 72 లక్షల రూపాయల చెక్కును మంత్రి అందించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాంబశివారెడ్డి, ముత్తుకూరు తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో లక్ష్మి కుమార్, ఎంపీపీ గండవరపు సుగుణ, ముత్తుకూరు సర్పంచ్ గూడూరు లక్ష్మి జడ్పిటిసి బందెల వెంకటసుబ్బయ్య ఎంపీటీసీ జయలక్ష్మి, నవీన్ బాష ,వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ ఆసరా లబ్ధిదారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా సభను జయప్రదం చేయండి.

## బీసీ సెల్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు.



మదనపల్లి జనవరి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా సభను జయప్రదం చేయండని బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు పిలుపు నిచ్చారు. గురువారం మొలకల చెరువు మండలం దేవలచెరువు గ్రామ టీడీపి కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అప్రజాస్వామిక, అహంకార ప్రభుత్వాన్ని గద్దించడానికి సమర శంఖం పూరిస్తూ జిల్లా పర్యటనలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీలేరుకు విచ్చేస్తున్న సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేది ఉదయం 10 గం కు పీలేరులోజరిగే రా కదలిరా మహాసభను విజయ వంతం చేయాలని టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేయవల సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రసీదు తిరుమలరెడ్డి, రామదాసు, జయరాము, గోపాల్ రెడ్డి, పెద్ద రెడ్డప్ప, బేరి శ్రీనివాసులు, వెంకటమల్లు, వెంకటరమణ, నాగరాజు, ఉత్తమనాయుడు, మస్తానప్ప, రాము, సుధాకర్, చలపతి లు పాల్గొన్నారు.

# ధార్మిక పర్యటన కార్యక్రమంలో పాల్గొన్న యల్లటూరు




రాజంపేట.జనవరి.25 (తరణం ప్రతినిధి)పట్టణం లోని పాత బస్టాండ్ కూడలి వద్ద జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానము లో గురువారం శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరీదేవి అనుజ్ఞ తో పూజ్యమఠాధిపతులు వీరశివకుమార స్వాముల వారు విశ్వజన వితకర వీర గురుదేవులు దివ్య ప్రబోధనములను ప్రజలకు చేరువ చేయడానికి సంకల్పించబడి పర్యటనలో భాగంగా రాజంపేటకు విచ్చేసి శాంతి హోమము, ధార్మిక కార్యక్రమాలు చేయు సందర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గురువారం రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు వెళ్లి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజంపేట మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాచకొండ లక్ష్మీప్రసన్నాచారి మరియు సభ్యులు యల్లటూరు శ్రీనివాసరాజుకు శాలువా కప్పి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్ల ప్రభాకర్ ఆచారి, చందలూరు సుబ్బాచారి, లోకేష్ ఆచారి, దార్ల రమణాచారి, శివాచారి, రాజా ఆచారి, రాజంపేట జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, పి.వి.ఆర్ కుమార్, నాసర్ ఖాన్, భీమినేని రమేష్, సురేష్, శెట్టం రవి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఓటర్ల దినోత్సవం




(విశాఖపట్నం. జనవరి 25, తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి.ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయ బాబు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు వేయడం మానొద్దు... మీ ఓటు హక్కు రాజ్యాంగం కల్పిం చిన హక్కు వృధా చేసుకోవద్దు అని సూచించారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు ఓటు హక్కు వినియోగించుకోవాలని డిప్యూటీ కలెక్టర్ %డ% ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు జే.వి యస్.యస్ రామ్మోహన్ రావు అన్నారు.అంతేకాకుండా మీకు తెలిసిన 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకొని రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జయ అన్నారు. జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు విద్యార్థులందరి చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటర్ నమోదు కార్యక్రమం లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారిని డాక్టర్ బి .లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, శ్రీనివాస్, అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

26 .01_Thur-Tharanam 1-8.qxd 1/25/2024 6:40 PM Page 6

26 .01_Thur-Tharanam 1-8.qxd 1/25/2024 6:40 PM Page 7



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే సీఎం జగన్ ధ్యేయం...

## ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





అన్నమయ్య జనవరి 25 (తరణం బ్యూరో) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే సీఎం జగన్ ధ్యేయమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టనంలోని ఎస్ పి కార్యాలయానికి ఎదురుగా మెప్మా ఆధ్వర్యంలో రూ 2 లక్షల ఋణం పొంది ప్రొఫరైటర్ అనురాధచే ఏర్పాటైన పట్టణ ప్రగతి యూనిట్ చిన్న తరహా మసాలాల తయారీ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, కౌన్సిలర్లు, అధికారులతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# ప్రజాస్వామ్యంలో!... ఓటు వజ్రాయుధం

## ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వరం
## 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా తప్పనిసరిగా నమోదు కావాలి
## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్






అన్నమయ్య జనవరి 25( తరణం బ్యూరో ) ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. ఓటుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు.గురువారం ఉదయం రాయచోటి బంగ్లా వద్ద నున్న జూనియర్ కాలేజీ మైదానంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య అవగాహనా ర్యాలీని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జూనియర్ కాలేజి మైదానం నుంచి బంగ్లా కూడలి, ఠాణా, డా.బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే కూడలి మీదుగా మాసాపేటలోని సాయి శుభ కళ్యాణ మంటపం వరకు కొనసాగింది. ర్యాలీలో కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ మండపంలో ఓటరుగా నమోదు కావల్సిన ఆవశ్యకతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ... ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ఓ వరం. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల మన భవిష్యత్తును నిర్ణయించుకునే అధికారం, మన సంక్షేమాన్ని గురించి ఎంచుకునే హక్కు, ముఖ్యంగా ఒక మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ఇవన్నీ ఓటు హక్కు ద్వారా సాధించేవే. నోటు కోసం, మద్యం కోసం ఓటు హక్కు దుర్వినియోగం కారాదు. కొంతమంది ఓటు హక్కును వినియోగించుకోవడమే మానేశారు. ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రమాదకరం. ఓటు అనేది మన హక్కు మాత్రమే కాదు ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలు అవగాహనతో ఓటు హక్కును వినియోగించుకోవాలి. 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా దరఖాస్తు చేసుకొని నమోదు కావాలి. ఓటు హక్కు, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి మాట్లాడుతూ... స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వామ్యం బలపడాలంటే ఓటు కీలక పాత్ర పోషిస్తుంది. బాధ్యత కలిగిన పౌరుడిగా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయి ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యంలో మన భవిష్యత్తును నిర్ణయించేది ఓటు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులలో ఓటు కూడా ఒకటి. ఓటు వినియోగంలో ప్రలోభాలకు, ఆవేశాలకు, కుల ప్రభావానికి గురికారాదు. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది లాంటిది. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులే ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చాలా ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్స్ ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్, ఆర్డీఓ ఘనంగా సన్మానించారు. ఓటరుగా కొత్తగా నమోదైన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. ఓటరు జాబితాకు కృషిచేసిన బిఎల్వోలు, సూపర్వైజర్లు, వీఆర్వోలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రేమంత్ కుమార్, ఎంఈఓ వెంకట శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, సాయి కళాశాల యాజమాన్యం శ్రీనివాసరాజు, కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలు, అవాస్తవాలు నమ్మకండి..

## కృష్ణపోర్టు మూతపడడం అసాధ్యం
## టెర్మినల్ సర్వీసులు యధావిధిగా కొనసాగుతాయి
## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నెల్లూరు జనవరి 25(తరణం బ్యూరో )కృష్ణపట్నం పోర్టు మూతపడుతుందని, కంటైనర్ టెర్మినల్ తరలిస్తారని వస్తున్న అవాస్తవాలు, దుష్ప్రచారాలు నమ్మొద్దని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం కృష్ణపట్నం పోర్టు టెర్మినల్‌ను మూసివేస్తారని, ఉద్యోగులను తొలగిస్తారనే పుకార్ల నేపథ్యంలో పోర్టు ఉద్యోగులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టు మూతపడుతుందనే విషయాన్ని మంత్రి కొట్టిపారేశారు. పూర్తి అవాస్తవమన్నారు. ఇక కంటైనర్ టెర్మినల్ సర్వీసులు నిలిపోతాయనేది కూడా పూర్తిగా అవాస్తమని, ఈ విషయాన్ని పోర్టు యాజమాన్యం వారు ఖండిరచారని, యధావిధిగా కంటైనర్ టెర్మినల్ సేవలు కొనసాగిస్తామని స్పష్టంగా తెలిపారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఒకవేళ ఎప్పుడైనా కంటైనర్ సర్వీసులను తొలగించేందుకు పోర్టు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటే, కంటైనర్ సర్వీసెస్ ప్రొవైడర్స్ తరపున తాను పోరాటం చేస్తానన్నారు. కంటైనర్ సర్వీసులు పోర్టుకు అనుసంధానంగా పనిచేయాలి తప్ప ఏ ఒక్క సర్వీసు కూడా పోర్టు నుంచి తొలగించేందుకు వీలులేదని, తొలగిస్తే ఊరుకోమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైతే అదనంగా వెజల్స్ తెప్పించి కంటైనర్ సర్వీసు ద్వారా ఉపాధి పొందుతున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కంటైనర్ సర్వీసులో పనిచేస్తున్న సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ఉద్యోగికి కూడా నష్టం జరగకుండా అండగా వుంటామని, అవసరమైతే వారికి పోర్టులో ఇంతకంటే మెరుగైన ఉద్యోగాలిప్పిస్తామని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పోర్టును మరింత విస్తరిస్తామని, దేశానికే తలమానికంగా కృష్ణపట్నం పోర్టును నిలిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# పెన్షనర్స్ ధర్నా ను విజయవంతం చేయండి

## -ప్రభుత్వ పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి



కడప జనవరి 25 (తరణం రాయలసీమ బ్యూరో)రాష్ట్ర సంఘ పిలుపు మేరకు ప్రతి జిల్లాలో స్థానిక కలెక్టరేట్ ఎదుట జనవరి29వ తేదీన ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కడప ప్రభుత్వ పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి తెలియజేసారు. స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో జాక్టో లో సభ్యులైన వివిధ ఉపాధ్యాయ , ఎన్ జి ఓ ల సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. డిమాండ్స్ పై చర్చించి, ధర్నా విజయవంతానికి ప్రతి సహకరించాలని కోరారు .ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు జమాల్ రెడ్డి, రాజు, తిరుపాల్, రమణా రెడ్డి, మాధవ రెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు మాట్లాడుతూ పెన్షనర్స్ న్యాయమైన కోర్కెల సాధనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, మేమంతా ప్రత్యక్షంగా ధర్నా లో పాల్గొని సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెళ్ళేవిధంగా కృషి చేస్తామని అన్నారు .పెన్షనర్స్ సమస్యలు అంటే ప్రతి ఉద్యోగి సమస్యలేనని, ప్రభుత్వ ఉద్యోగులందరు, ఈ గొడుగు క్రిందకు రావలసినవారేనని వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, రాధాకృష్ణ, బాలయెల్లారెడ్డి తెలియజేశారు .అన్ని యూనియన్లు కలసి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

# సంపూర్ణంగా అమలుచేసిన సీఎం జగన్...

## నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా సదస్సులో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి




లక్కిరెడ్డిపల్లె, జనవరి 25 తరణం విలేఖరివైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలుకు వరం అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం లక్కిరెడ్డిపల్లె మండలంలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా సదస్సులో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డిపాల్గొన్నారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూజగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మల కు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటితో సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చారన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 436 సంఘాలకు రూ 3.07 కోట్లు లబ్ది చేకూరిందన్నారు.వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాలలో జగన్ ప్రభుత్వం జమ చేయడం చరిత్రాత్మకమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ,108,104 ,ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలు ను పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నాలుగన్నరేళ్ల కాలంలోనే సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, అమ్మఒడి, చేయూత, ఆసరా విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు.విద్య,వైద్య రంగాలకు పెద్దపీట వేసినసీఎంజగన్.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్య,వైద్య రంగాలుకు పెద్దపీట వేశారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. విద్యాభివృద్ధికి పెట్టే ప్రతి రూపాయి ఈ రాష్ట్ర ఆస్తి అని సీఎం భావిస్తున్నారన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, నాడు నేడు పథకాలును పెట్టి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు.తల్లి దండ్రులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రూ 2.50 లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజల ఖాతాలలో జమచేసిన ముఖ్యమంత్రి జగన్ అధికారం చేపట్టే నాటికి ఖాజానాలో వంద కోట్లు రూపాయలు మాత్రమే ఉన్నాయని ఈనాడు రామోజీరావు వార్తలు రాసారన్నారు.అలాంటిది రూ 2.50 లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారాప్రజల ఖాతాలలోకి నేరుగా సీఎం జగన్ జమ చేశారన్నారు.ఇంతకన్నా ఎక్కువగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. అమ్మఒడి కి రూ 30 వేల కోట్లు,చేయూతకు రూ 25 వేల కోట్లు, విద్యాదీవెనకు రూ 16 వేల కోట్లు, ఆసరా కు25,650 కోట్లు ను సీఎం జగన్ అందించాయారన్నారు.ఒక లక్ష కోట్ల నిధులను అవ్వాతాతల పెన్షన్ల కు అందించారన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా మరియు హౌసింగ్ కలిపి ఒక రాయచోటి నియోజక వర్గంలోనే సుమారు 2వేల కోట్లకు పైగా లబ్ది చేకూరిందన్నారు. ఆసరా నాలుగువిడతల ద్వారా నూరు కోట్ల రూపాయలకు పైగా లబ్ది చేకూరిందన్నారు.ఆరోగ్యశ్రీ పరిమితిని రూ 5 లక్షల నుంచి రూ 25 లక్షలకు పెంచిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు.రాయచోటి నియోజకప్రజల సంక్షేమం కోసం పనిచేయని చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలోలేరన్నారు.దుష్టచతుష్టమయుల దుష్ప్రచారాలును తిప్పికొట్టాలిప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే జగన్ ప్రభుత్వంపై దుష్ట చతుష్టలు చేస్తున్న దుష్ప్రచారాలును ప్రజలే తిప్పికొట్టాలన్నారు. అర్హతే ఆధారంగా పేదలకు మేలు చేస్తున్నందుకా సీఎం జగన్ ను సైకో అని విమర్శిస్తున్నారంటూ ఆయన దుయ్యబట్టారు.జగన్ వైపు ధర్మం,న్యాయం ఉన్నాయి జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయన్నారు. చంద్రబాబు పాలన అంతా మోసం,దగా లుతో జరిగిందన్నారు.ధర్మం వైపున నిలబడిన జగన్ కు ప్రజలందరూ అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.శ్వసక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో అక్క చెల్లెమ్మలు స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హతే ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు.జగన్ పాలనలో అర్హతే ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ ,అభివృద్ధి పథకాలు అందుతున్నాయని శ్రీకాంత్ అన్నారు.కులాలు, మతాలు ,పార్టీలు, వర్గాలను చూడడం లేదన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.హామీలను నెరవేర్చక మ్యానిఫెస్టోను దాచిపెట్టిన వ్యక్తి చంద్రబాబు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు నెరవేర్చక ఆన్ లైన్ లో మ్యానిఫెస్టోను లేకుండా చేసిన వ్యక్తి అన్ని అన్నారు.అదే జగన్ నాలుగన్నరేళ్ల పాలనలో 99శాతానికి పైగా హామీలను నెరవేర్చి మాటమీద నిలబడే వ్యక్తిగా పేరొందరన్నారు.రోనాలో ప్రజలకు తోడుగా నిలిచాం.కరోన కష్ట కాలంలోనూ తాము ప్రజలకు తోడుగా నిలిచామన్నారు. సొంత డబ్బులు రూ 30 లక్షలుతో నియోజక వర్గ పరిధిలో ఇంటింటా ఆనందయ్య మందును పంపిణీ చేశామన్నారు. ఇప్పుడు ప్రగల్భాలు పలికే టి డి పి నాయకులు కరోన సమయంలో ఎక్కడికి పోయారని ప్రశ్నించారు.మీ బిడ్డగా, తమ్ముడిగా, అన్నగా తోడుంటాప్రజల కష్ట సుఖాలలోబిడ్డగా,తమ్ముడిగా, అన్నగా, ఒక కుటుంభ సభ్యుడి వలే తోడుంటానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.ఆత్మీయ స్వాగతాలు.వై ఎస్ ఆర్ ఆసరా సదస్సుకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి మహిళలు కర్పూర హారతులుతో స్వాగతం పలికారు. స్థానిక నాయకులు గజమాలలుతో సత్కరించారు.అంబరాన్నంటుతున్న ఆసరా సంబరాలు.జై జగన్ నినాదాలుతో హోరెత్తిన సభా ప్రాంగణంరాయచోటి నియోజక వర్గంలో ఆసరా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.మహిళల్లో ఆర్థిక కాంతులు వెల్లివిరుస్తున్నాయి.ముఖ్యమంత్రి జగనన్న తమ జీవితాలలో వెలుగులు నింపుచున్నారని, వారి మేలు మరువలేమంటూ డ్వాక్రా అక్క చెల్లెమ్మలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జై జగనన్న అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.వచ్చే ఎన్నికల్లో జగన్ కు అండగా నిలుస్తామంటూ మహిళలు బహిరంగంగా చెప్పుచున్నారు. మెగా చెక్ అందచేతవైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడతలో లక్కిరెడ్డిపల్లె మండలంలోని 436 సంఘాలకు రూ 3.07 కోట్లు విలువ చేసే మెగా చెక్ ను ప్రజా ప్రతినిధులుతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అందచేశారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీపి అంబాబత్తినరెడ్డయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, రైతు నాగలక్షుమమ్మ, వ్యవసాయ శాఖ జిల్లా సలహా మండలి సభ్యులు రవీరాజు,, సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, వెంకట్రమన,జనార్దన్ రెడ్డి, గడ్డం ప్రభాకర్ రెడ్డి,,ఎంపీటీసీలు దస్తగిరి, జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ,శంకర్ నాయుడు, ఉప సర్పంచ్ లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, కొండ ప్రసాద్ రెడ్డి,దేవేంద్ర రెడ్డి, దుర్గయ్య, వాటర్ షెడ్ చైర్మన్ లు నాగముని, మల్ రెడ్డి, మాజీ కో అప్షన్ సభ్యులు అహమ్మద్ బాషా, మైనార్టీ నాయకులు చాన్ భాష, జాకీర్, అబ్దుల్ నబీ, బాబ్జాన్,వార్డు మెంబర్లు సైమన్,బస్సయ్య,ఖాజా,వైయస్సార్సీపి నాయకులు శిద్దారెడ్డి, మల్ రెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, లక్ష్మిరెడ్డి, రవి ఆచారి,, నారద,సుబ్బరాయుడు, సుబ్బయ్య,పోవైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఓ

26 .01_Thur-Tharanam 1-8.qxd 1/25/2024 6:40 PM Page 8



# విలువైన ఓటుహక్కును వినియోగించుకోవడం మన బాధ్యత

**-యువ ఓటర్లకు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సందేశం**
**-ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు**
**-ఆకట్టుకున్న ఓటరు దినోత్సవ భారీ ర్యాలీ**







కడప, జనవరి 25 (తరణం బ్యూరో) : ప్రజాస్వామ్య దేశంలో విలువైన ఓటుహక్కును వినియోగించుకోవడం పౌరులుగా మన బాధ్యత అని.. అర్హులయిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు యువ ఓటర్లకు సందేశం ఇచ్చారు. గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సభాభవ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప ఆర్డీవో మధుసూదన్, గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా|| రవీంద్రనాథ్ లు గౌరవ అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1950 సంవత్సరం 25వ తేదీన భారత ఎన్నికల సంఘం (సీఈసీ) ఏర్పడిన నాటి నుండి.. ప్రతి ఏడాది జనవరి 25న వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం 2011 జనవరి 25వ తేదీ నుండి.. భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటును యావత్ భారతావనికి స్ఫురణకు తెచ్చేలా, ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా ఈ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. కొత్త ఓటర్లను ప్రోత్సహించడం, వోటింగ్ నమోదు సులభతరం చేయడమే ఈ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు.18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కును పొంది, బాధ్యతగా.. ఓటుహక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా.. అమూల్యమైన, విలువైన ఓటుహక్కును సద్వినియోగించుకుని.. ప్రజాస్వామ్య దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకోవాలని యువ ఓటర్లకు ఆయన సందేశం ఇచ్చారు. జిల్లాలో ప్రస్తుతం 16.16 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని.. వీరంతా ఓటును తమ హక్కుగా గుర్తించడంతో పాటు.. తమ బాధ్యతగా భవించాలన్నారు. అర్హత ఉన్న వారంతా ఖచ్చితంగా అవగాహనతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా.. పటిష్టమైన నాయకున్ని ఎన్నుకున్న వారవుతారన్నారు. తద్వారా సమాజానికి ఉపయోగపడే నాయకుల పరిపాలన అందుతోందన్నారు. గత శాసన సభా ఎన్నికలకు జిల్లాలో 70 శాతం పైగా వోటింగ్ శాతం నమోదు కావడం

శుభపరిణామం అన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని.. జిల్లా కలెక్టర్ ఓటర్లను కోరారు.ర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా|| రవీంద్రనాథ్ మాట్లాడుతూ...ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలన్నారు. ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికలు వచ్చినప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించినప్పుడే మంచి నాయకులు ఎన్నికై దేశ అభివృద్ధికి దోహదపడిన వారవుతారని తెలిపారు. పభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని... ప్రతి పౌరుడికి ఓటు రాజ్యాంగం ఇచ్చిన బాధ్యత అని అన్నారు. గ్రామమైన, రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శక్తివంతమైన నాయకుని ఎన్నిక చేసుకోవాలన్నారు. అటువంటి నాయకులను ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకొని బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని ఆమె వివరించారు.అనంతరం.. కార్యక్రమానికి హాజరయిన వారితో..భారతదేశ పౌరులమయిన మేము విశ్వాసంతో.. మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయిత నిష్పక్షపాత ఎన్నికల ప్రాబవాన్ని నిలబెడుతామని.. మతం, జాతి, కులం, వర్గం, భాష వంటి తేడాలు లేకుండా.. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా.. ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటువేస్తాం.. అంటూ.. కడప ఆర్డీవో మధుసూదన్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలో కొత్తగా ఓటు హక్కుకు అర్హత పొందిన పలువురు యువతీ యువకులకు.. జిల్లా కలెక్టర్, తదితర ముఖ్య అతిధులు నూతన ఈ-ఎపిక్ కార్డులను అందజేసి వారిని అభినందించారు. అలాగే.. పలువురు సీనియర్ ఓటర్లను ముఖ్య అతిధులు శాలువతో సత్కరించారు. కార్యక్రమానికి ముందుగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని... జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముద్ర డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నగర తాహశీల్దార్ శివరామి రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ చంద్రమౌళి, సూపరిడెంట్ శివారెడ్డి, జిల్లా అధికారులు, జిల్లా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు సీనియర్ ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న ర్యాలీ...14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ లో ర్యాలీని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ, ఓటర్లలో అవగాహనను పెంచే నినాదాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో జేసీ గణేష్ కుమార్, కమిషనర్ ప్రవీణ్ చంద్, ఆర్డీవో మధుసూధన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచ్చంద సంస్థల ప్రతినిధులు, యువ ఓటర్లయిన కళాశాల విద్యార్థులు, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# పెన్షనర్ల ధర్నాకు సహకరించండి

**-పెన్షనర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి**



కడప జనవరి 25 (తరణం రీజినల్ బ్యూరో)ప్రభుత్వ పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఈ నెల29వ తేదీన స్థానిక కరెక్టరేట్ ఎదుట రాష్ట్ర సంఘ సూచనల మేరకు ధర్నా నిర్వహించి,కలెక్టర్ కు వినతిపత్రం అందించనున్నట్లు పెన్షనర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి ,అసోసియేట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ అన్నారు . ధర్నాకు సంబంధించిన వివరాలను ఒకటవ పోలీస్ స్టేషన్ సి ఐ భాస్కర్ రెడ్డి .ని కలసి, సహకరించవలసినదిగా వినతిపత్రాన్ని అందజేశారు. మేము కూడా రేపటి పెన్షనర్లమే కదా అని సి ఐ చెబుతూ, పెన్షనర్స్ ధర్నా కు ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు .ఈ కార్యక్రమం లో బాలసుబ్రమణ్యం, నగేష్,రాజగోపాల్ రెడ్డి, పుల్లయ్య, సుబ్బారాయుడు పెన్షనర్ల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు .

# బద్వేల్ లో జాతీయ ఓటర్ల దినోత్సవం



బద్వేలు జనవరి 25 తరణం ప్రతినిధి బద్వేల్ పట్టణంలోని శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పిజీ కళాశాల ఎన్సిసి, నేవీ, ఆర్మీ వారి ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఓటర్ల ఘనంగా నిర్వహించారు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పిజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఎన్సిసి, నేవీ, ఆర్మీ విద్యార్థినీ విద్యార్థులు కాలేజీ సిబ్బంది కాలేజ్ క్యాంపస్ నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్టీవో ఆకుల వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఓటు విశిష్టత గురించి వివరించారు ఈ సందర్భంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని తమ బాధ్యతను నెరవేర్చుకోవాలని అన్నారు 18 సంవత్సరాల పైబడిన యువ ఓటర్లు తమ ఓటు హక్కును నిస్వార్థంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఓటు వేయాలన్నారు రాజ్యాంగం లోని 324 ఆర్టికల్ ప్రకారం 1950 సంవత్సరంలోనే కల్పించడం జరిగిందని ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు ఓటు ద్వారానే మన భవిష్యత్తును మార్చుకునేందుకు సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బద్వేలు గోపవరం తాసిల్దారులు మధుసూదన్ రెడ్డి దామోదర్ రెడ్డి బద్వేల్ మున్సిపల్ కమిషనర్ కె వి కృష్ణారెడ్డి కళాశాల పరిపాలన అధికారి మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ విద్యార్థి విద్యార్థినీలు తదుపరులు పాల్గొన్నారు.

# ఆసరా కాదు ..ఇది టోకరా

**-ఇచ్చేది గోరంత...దోచేది కొండంత**
**-తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి**




బద్వేలు జనవరి 25 తరణం ప్రతినిధి డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ. 20 వేలు లబ్ధిపొందారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ధి రూ. 15 వేలకు తగ్గిపోయిందని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ 1 రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. ఈ 50 లక్షలమంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా వేశారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారు. 35 లక్షలమందికి మొండిచేయి చూపారు.మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రూ. 2 లక్షల విలువ గల నాశిరకం మద్యం అమ్మారు. భార్యాబిడ్డలు తినాల్సిన మందు బాబుల కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్ రెడ్డి దోచుకుతింటున్నాడు. నాశిరకం మద్యంతో 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది అకాలమృత్యువాత పడ్డారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నాడు జగన్ .పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని రక్షిస్తున్న జగన్ రెడ్డి మహిళా ద్రోహి కాదా? చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్ రెడ్డి మహిళాద్రోహి. కొని తినే ప్రతి వస్తువుపై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57 నెలల పాలనలో రూ. 3 లక్షల భారం మోపారు. జగన్ ఇచ్చేది గోరంత-దోచేది కొండంత. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీ రూ.5 లక్షలకు వర్తింపజేస్తే,దాన్ని జగన్ రెడ్డి రూ. 3 లక్షలకు కోత కోసి మోసం చేశాడు. ఆ రూ. 3 లక్షలకు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తోంది,కానీ జగన్ ఇచ్చింది సున్నా. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ. 10 వేల నుంచి రూ. 30 వేలు బలవంతంగా వసూలు చేశాడు. సెంటు పట్టాలో ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వలేదు. చంద్రన్న అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి ఏడాది నుంచే 3 వేల ఇళ్లు ఇచ్చి ఉండేవారు. వాయిదాల వల్ల ఒక్కో అవ్వాతాత రూ. 30 వేలు నష్టపోయారు. పెళ్లి కానుకల రద్దు వల్ల కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారు.అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ. 6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ. 1000 మాత్రమే అని అన్నారు.మరోవైపు 2014 ఏప్రిల్ 1 నాటికి డ్వాక్రా సంఘాల ఎన్.పి.ఏలు 10.33 శాతం (ఎస్ ఎల్ బిసి -182) ఉండగా 2019 ఏప్రిల్ 1 నాటికి 1.56 శాతానికి తగ్గించిన ఘనత చంద్రబాబుది( ఎస్ ఎల్ బి సి 206). కానీ జగన్ రెడ్డి 18 శాతం అంటూ నిస్సిగ్గుగా రోత రాతలు రాయిస్తోంది వాస్తవం కాదా?. ఎన్ ఎస్ ఆర్ బి ప్రకారం ఒక్క 2022లోనే మహిళలపై 25,503 నేరాలు జరిగాయి. 601 అత్యాచారాలు,180 అత్యాచార యత్నం ఘటనలు వెలుగుచూశాయి.. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది. . వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు,చిన్నారులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2021 మహిళల అదృశ్యం ఘటనలు 43.45 %, చిన్నారుల అదృశ్యం ఘటనలు 53.61% పెరిగాయి. . జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 57 నెలల్లో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయి. దిశా చట్టం ప్రచారార్భాటానికే పరిమితమైంది. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ కూడా కారణాలుగా ఉన్నాయి. జాతీయ కుటుంబ,ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6% బాలికలు గర్భం దాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో

ఉంది. మహిళా సంక్షేమకోతల వల్లే ఈ స్థితి వచ్చింది.. అయినా మహిళలను బాగు చేశాను, మహిళలను ఉద్ధరించాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటని సూర్యనారాయణ రెడ్డి విరుచుకుపడ్డారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం



లక్కిరెడ్డిపల్లి. జనవరి 25 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లి లోని స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఎన్. ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఓటుతోనే రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి సాధ్యమని ఓటు వజ్రాయుధం లాంటిదని తెలిపారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు సమావేశ అనంతరం మానవహారాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ సమావేశానికి కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.